


quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక




| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 111 | బుధవారం | 14-01-2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8 |
|---|---|---|---|---|---|---|
| MALKAJGIRI | Volume: 3 | Issue: 111 | Wednesday | 14-01-2026 | Price: ₹3/- | Pages: 8 |



## 18న మేడారంలో కేబినెట్ భేటీ!

19న మేడారం పనులకు సీఎం ప్రారంభోత్సవాలు

19న రాత్రికి దావోస్ వెళ్లనున్న రేవంత్

హైదరాబాద్, జనవరి13 (క్విక్ టుడే న్యూస్):
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 18న ములుగు జిల్లా మేడారంలో నిర్వహించాలని ప్రభుత్వం

మిగతా 2లో




## గాదె ఇన్నయ్య ఆశ్రమం, ఇంట్లో సోదాలు

బృందాలుగా ఎన్ఐఏ అధికారుల తనిఖీలు

జనగామ, జనవరి13 (క్విక్ టుడే న్యూస్):
సామాజిక ఉద్యమకారుడు గాదె ఇన్నయ్యకు చెందిన జాఫర్‌ఘడ్ ప్రాంతంలోని మాఇల్లు అనే పేరుతో ఉన్న

మిగతా 2లో



# ఇరాన్‌లో హింసాకాండ

## 2వేల మందికి పైగా మరణాలు

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు

పౌరులతో పాటు భద్రతా సిబ్బంది మృతి

600లకుపైగా ప్రదేశాల్లో కొనసాగిన నిరసనలు

మానవ హక్కుల కార్యకర్తల వార్తా సంస్థ వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి13:
ఇరాన్‌లో అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనల్లో భారీ సంఖ్యలో మరణాలు చోటుచేసుకున్నట్లు ఆందోళన కలుగుతోంది. ఇప్పటివరకు 2వేల మందికి పైగా చనిపోయినట్లు అధికారిక సమాచారం రాగా.. ఈ సంఖ్య రెండు వేల వరకు ఉండొచ్చని ఇరాన్ అధికారులు సంకేతాలిచ్చారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనల్లో పౌరులతో


మిగతా 2లో

## ట్రంప్ మరో పిడుగు

ఇరాన్‌తో వ్యాపార దేశాలపై 25 శాతం సుంకాలు

హెచ్చరికలు జారీ చేసిన అమెరికా అధ్యక్షుడు

ట్రంప్ బెదిరింపులకు లొంగబోమన్న ఖొమేనీ



2

## సీఎం ఫోటోలు మార్ఫింగ్

రేవంత్ రెడ్డి ఫొటోలను అసభ్యకరంగా పోస్ట్

ఐఏఎస్ మహిళా అధికారిని కించపరిచేలా వార్తలు

హైదరాబాద్ సీసీఎస్, నారాయణపేట జిల్లా మద్దూర్‌లో కేసులు

8మందితో సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ ఉత్తర్వులు

నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్‌కు సిట్ బాధ్యతలు అప్పగింత

హైదరాబాద్, జనవరి13 (క్విక్ టుడే న్యూస్):



హైదరాబాద్ సీసీఎస్‌తో పాటు నారాయణపేట జిల్లా మద్దూర్‌లో నమోదైన సంచలన కేసుల్లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రత్యేక దర్యాప్తు బృందంను ఏర్పాటు చేశారు. ఈ సిట్‌కు హైదరాబాద్ సీపీ సజ్జనార్ నాయకత్వం వహించనున్నారు. మొత్తం 8 మంది సభ్యులతో ఈ ప్రత్యేక బృందాన్ని డీజీపీ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోలను అసభ్యకరంగా పోస్ట్ చేసిన వ్యవహారంలో తెలంగాణా పబ్లిక్ టీవీ

మిగతా 2లో



## వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే

ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తాం

ప్రతి కుక్కకాటుకు పరిహారం చెల్లించాల్సిందే

ఒక్క కుక్క కరిచినా అందుకు బాధ్యత వహించాల్సిందే

అందుకు విధించే జరిమానాలకు సిద్ధంగా ఉండండి

వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారు కూడా దోషులే

ఘాటు హెచ్చరిక చేసిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ, జనవరి13:
వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేందుకు

మిగతా 2లో



## 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు

రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,జనవరి13 (క్విక్ టుడే న్యూస్):
ధాన్యం కొనుగోలులో తెలంగాణ రికార్డు సృష్టించిందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముందెన్నడూ లేని రీతిలో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం

మిగతా 2లో

## సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కైట్ ఫెస్టివల్


దాదాపు 19 దేశాల నుంచి కైట్ ప్లయర్స్ హాజరు





హైదరాబాద్, జనవరి13 (క్విక్ టుడే న్యూస్):
కనువిందు చేసే కైట్లు, నోరూరించే స్వీట్లతో.. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ స్వీట్స్ అండ్ కైట్స్ ఫెస్టివల్ మంగళవారం

మిగతా 2లో



## బెట్టింగ్ యాప్‌కు మరో యువకుడు బలి

నిజామాబాద్ జిల్లాలో విషాద ఘటన

చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణం

నిజామాబాద్, జనవరి13 (క్విక్ టుడే న్యూస్):
బెట్టింగ్ యాప్‌లను కట్టడి చేసేందుకు ప్రభుత్వం తన వంతు ప్రయత్నాలు చేస్తున్నా యువత మాత్రం పట్టించుకోవడం లేదు.. ఈ తరహా యాప్‌ల బారినపడవద్దంటూ యువతను గట్టిగా

మిగతా 2లో

## కాంగ్రెస్‌లో కవితకు ఛాన్స్‌లేదు

బీఆర్‌ఎస్‌కు గతమే తప్ప భవిష్యతు లేదు

కేసీఆర్ కుటుంబ అవినీతిపై కవిత వ్యాఖ్యలే నిదర్శనం

మీడియాతో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్, జనవరి13 (క్విక్ టుడే న్యూస్):



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారంటూ కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తోసిపుచ్చుతూ.. అలాంటిదేమీ లేదని అన్నారు. మంగళవారం నాడు మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ..

మిగతా 2లో




## నారావారి పల్లెలో సంక్రాంతి సంబరాలు

ఉత్సాహంగా పాల్గొన్న చంద్రబాబు కుటుంబం

ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన చంద్రబాబు

4



## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుదిజాబితా ప్రకటన

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు

26,80,014 మంది మహిళా ఓటర్లతో వారిదే అగ్రస్థానం

నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు

హైదరాబాద్, జనవరి13 (క్విక్ టుడే న్యూస్):
తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. వీరిలో 25,62,369 మంది పురుష

మిగతా 2లో

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

బుధవారం 14 జనవరి 2026 quicktodaynews.com



# ఇరాన్‌లో హింసాకాండ

తరువాయి పేజీ..



## సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో
# కైట్ ఫెస్టివల్

ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం నగర వాసులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. తెలంగాణా పర్యాటక శాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న ఈ గ్రాండ్ ఈవెంట్‌కు దాదాపు 19 దేశాల నుంచి కైట్ ఫ్లయర్స్ హాజరయ్యారు. ఇక దేశంలోని వివిధ నగరాలకు చెందిన దాదాపు 50 మంది నేషనల్ కైట్ ఫ్లయర్స్, జంట నగరాలతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన యువత సైతం భారీగా ఈ పంతగులు ఎగురవేసే కార్యక్రమానికి హాజరైంది. చిన్న స్థాయి నుంచి భారీ గాలి పటాలను పరేడ్ గ్రౌండ్స్ నుంచి ఎగురవేస్తున్నారు. థాయ్‌లాండ్, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, నైజీరియా, కెనడా, జపాన్, ఫ్రాన్స్, ఇటలీ, రష్యా, స్విట్జర్లాండ్, మలేషియా తదితర దేశాలకు చెందిన కైట్స్‌తో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇవి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటున్నాయి. మరోవైపు స్వీట్ ఫెస్టివల్‌లో భాగంగా 60 స్టాల్స్ ఏర్పాటు చేశారు. దాదాపు 200 మంది పోలీసులతో పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటుచేశారు. కైట్ ఫెస్టివల్ మూడు రోజుల పాటు అంటే.. జనవరి 13 నుంచి 15 వ తేదీ వరకు జరగనుంది. ఉదయం 10:00 నుంచి రాత్రి 9:00 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## కాంగ్రెస్‌లో కవితకు ఛాన్స్‌లేదు

కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశమే లేదని స్పష్టం చేశారు. తెలంగాణాలో బీఆర్ఎస్ పార్టీకి గతం తప్ప.. భవిష్యత్తు లేదంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబ అవినీతి గురించి కవిత నిజాలు చెప్తున్నారన్నారు. తాము చేసిన ఆరోపణలపై కవిత సమాధానం రూపంలో రుజువైందని చెప్పారు. కవిత మాటలతో కేసీఆర్ అవినీతి నిజమని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆయన చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణా ప్రయోజనాలే ముఖ్యమని.. ఒక్క నీటిబొట్టును కూడా వదలమని తేల్చిచెప్పారు. అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీల విషయంలో మంచి స్పందన వస్తోందని నమ్ముతున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో కార్పొరేషన్ ఛైర్మన్లను భర్తీ చేస్తామని ప్రకటించారు. పదవులు తక్కువ అయ్యాయని... ఆశావహులు ఎక్కువ అయ్యారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ తరపున ఒక కమిటీ వేస్తామని.. సర్వేల ఆధారంగా టికెట్లు ఇస్తామని చెప్పారు. గెలిచే అభ్యర్థులకే టికెట్ ఇస్తామని మహేశ్ కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుపై పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బీజేపీని తెలంగాణాలో నమ్మే పరిస్థితి లేదన్నారు మహేశ్ కుమార్. మత రాజకీయాలు రాష్ట్రంలో నడవవని అన్నారు. రాముడికి, బీజేపీకి సంబంధమేంటి అని ఆయన ప్రశ్నించారు. తాము హిందూ ఆచారాలను పాటిస్తామని.. కానీ హిందూ సెంటిమెంట్‌తో ఓట్లు అడగమని తెలిపారు. తనకు, సీఎం రేవంత్ మధ్య మంచి సాన్నిహిత్యం ఉందన్నారు పీసీసీ చీఫ్. మంత్రులకు, సీఎంకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని మహేశ్ తేల్చిచెప్పారు. ఇతర మంత్రుల శాఖల్లో ముఖ్యమంత్రి తలదూర్చరన్నారు. మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నారని వెల్లడిరచారు. డీ సెంట్రలైజేషన్ కోసమే మేడారంలో క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేస్తున్నారని పీసీసీ చీఫ్ తెలిపారు. కేసీఆర్.. కుమారుడికి ఒక జిల్లా, కూతురికి ఒక జిల్లా, అల్లుడికి ఒక జిల్లా ఇచ్చారని పీసీసీ చీఫ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ అశాస్త్రీయంగా జిల్లాలను విభజించారని మండిపడ్డారు. శాస్త్రీయంగా జిల్లాల పునర్విభజన చేయాలని కమిటీ వేస్తున్నామని తెలిపారు. సికింద్రాబాద్‌ను ఎవరు ముట్టుకున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ గాబరా పడుతున్నారని ప్రశ్నించారు.

## బెట్టింగ్ యాప్‌కు
# మరో యువకుడు బలి

హెచ్చరిస్తోంది. అయినప్పటికీ కొందరు యువత వాటి కారణంగా బలవంతంగా ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా ఈ తరహా ఘటన నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కూనెపల్లిలో చోటు చేసుకుంది. 22 ఏళ్ల సంజయ్.. ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆడడం కోసం భారీగా అప్పు చేశాడు. ఆ అప్పులు తీర్చాలంటూ అతడిపై ఒత్తిడి అధికమైంది. తాను బెట్టింగ్ కోసం భారీగా అప్పులు చేసిన విషయాన్ని కుటుంబ సభ్యులకు చెబితే.. తిడతారని సంజయ్ భయపడ్డాడు. దాంతో తీవ్ర ఆందోళన చెందిన అతడు గత్యంతరం లేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనతో అతడి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. సంజయ్ బలవన్మరణంపై పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి.. అతడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బెట్టింగ్ యాప్‌ల బారినపడి.. తెలుగు రాష్ట్రాల్లో వందల మంది యువకులు ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. మరోవైపు బెట్టింగ్ యాప్‌ల ప్రచారం కేసులో పలువురు టాలీవుడ్ నటులను ఇప్పటికే సీఐడీ, సిట్ అధికారులు విచారించారు.. మరికొందరిపై ఇంకా విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే ప్రకాశ్ రాజ్, రాణా, మంచు లక్ష్మీ తదితరులను సీఐడీ అధికారులు పలుమార్లు విచారించిన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణ ఇంకా కొనసాగుతోంది. బెట్టింగ్ యాప్‌ల జోలికి వెళ్లవద్దంటూ యువతకు టాలీవుడ్ నటులు స్పష్టమైన సూచనలు చేసిన విషయం విదితమే.

## 18న మేడారంలో కేబినెట్ భేటీ!

నిర్ణయించినట్లు తెలిసింది. రాజదాని వెలుపల కేబినేట్ భేటీ జరపాలని నిర్ణయించడం ఇటీవల ఇదే ప్రథమం. అయితే సిఎం షెడ్యూల్ కారణంగా అక్కడ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై అధికారికంగా సమాచారం తెలియాల్సి ఉంది. 'సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర' ఈ నెల 28న ప్రారంభం కానుండడంతో.. సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలో క్యాబినెట్ భేటీ నిర్వహించనున్నట్లు సమాచారం. 18న ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు చేస్తారు. అక్కడే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సీపీఐ వంద సంవత్సరాల వేడుకకు హాజరవుతారు. అదే రోజు సాయంత్రానికి ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం మేడారం చేరుకుంటుంది. 5 గంటల తర్వాత క్యాబినెట్ సమావేశమయ్యే అవకాశాలున్నాయి. 19న ఉదయం అమ్మవార్ల నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం, దర్శనం అనంతరం ముఖ్యమంత్రి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు. అదే రోజు రాత్రి దావోస్‌కు వెళ్తారు. 18న మేడారంలో నిర్వహించాలని యోచిస్తున్న మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా త్వరలో పురపాలక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో పట్టణాభివృద్ధి పథకాలపై చర్చించే అవకాశముంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపైనా క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టనుండడంతో.. అందుకు అనుగుణంగా శాఖల వారీగా రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిసింది.

పాటు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు ఓ అంతర్జాతీయ మీడియా సంస్థతో ఇరాన్ అధికారులు వెల్లడించారు. అక్కడ పెరుగుతోన్న హింస చాలా భయపెడుతోందని ఐరాస మానవ హక్కుల సంఘం కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఇదే సమయంలో ఇరాన్‌కు చెందిన వెబ్‌సైట్ మాత్రం ఇటీవల ఆందోళనల్లో 10 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సంచలన కథనంలో పేర్కొంది. ఈ మరణాల వెనక ఉగ్రవాదులు ఉన్నారని ఆరోపించారు. మరోవైపు ఇటీవల ఘర్షణల్లో 12 వేల మంది చనిపోయినట్లు 'ఇరాన్ ఇంటర్నేషనల్' కథనం పేర్కొంది. భద్రతా సంస్థలు, అధ్యక్ష కార్యాలయం, ప్రత్యక్ష సాక్షులు, వైద్యాధికారులు.. తదితర వర్గాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ అంచనా వేసినట్లు తెలిపింది. జనవరి 8, 9 తేదీల్లోనే ఈ మరణాలు చోటుచేసుకున్నాయని, ఓ ప్రణాళిక ప్రకారమే ఈ హింసాత్మక ఘటనలు జరిగాయని వెల్లడిరచింది. ఆధునిక ఇరాన్ చరిత్రలో ఈ తరహా హింస ఎన్నడూ చోటుచేసుకోలేదని పేర్కొంది. దేశవ్యాప్తంగా 31 ప్రావిన్సుల్లో 600లకుపైగా ప్రదేశాల్లో నిరసనలు కొనసాగినట్లు అమెరికా కేంద్రంగా నడిచే మానవ హక్కుల కార్యకర్తల వార్తా సంస్థ పేర్కొంది. వందలాది మంది మృతి చెందగా, 10వేలకు పైగా నిరసనకారులను అక్కడి పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపింది.



అయితే, ఈ భయంకరమైన హింసాత్మక ఘటనలు ఇలాగే కొనసాగితే చాలా కష్టమని.. ఇరాన్ పౌరుల న్యాయమైన డిమాండ్లను తప్పక వినాల్సిందేనని ఐరాస మానవ హక్కుల హైకమిషన్ పేర్కొంది. మరణాలు వందల సంఖ్యలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయని ఆ సంస్థ అధికార ప్రతినిధి జెరెమీ లారెన్స్ పేర్కొన్నారు. అంతేకాదు.. అరెస్టైన వారిలో అనేక మందికి మరణశిక్ష పడవచ్చనే ఆందోళన వ్యక్తం చేశారు.

## సీఎం ఫోటోలు
# మార్ఫింగ్

వాట్సాప్ గ్రూప్‌నకు చెందిన కావలి వెంకటేశ్‌పై కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 11న మద్దూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఓ మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచే విధంగా వార్తలు టెలికాస్ట్ చేసిన వ్యవహారంలో హైదరాబాద్ సీసీఎస్‌లో మరో కేసు నమోదైంది. ఈ కేసులో రెండు తెలుగు న్యూస్ ఛానల్స్, ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేశ్ రంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ రెండు కీలక కేసుల్లో దర్యాప్తు బాధ్యతను సిట్‌కు అప్పగించారు. నారాయణపేట జిల్లా మద్దూర్, హైదరాబాద్ సీసీఎస్‌లో నమోదైన కేసులపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటుచేసింది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో 8 మందితో సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ శివధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కావలి వెంకటేశ్ అనే వ్యక్తి సీఎం ఫోటోలను అసభ్యకరంగా రూపొందించి వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశాడు. మహిళా ఐఏఎస్‌ను కించపరుస్తూ వార్తలను ప్రచారం చేయడంపై సీసీఎస్‌లో కేసు నమోదు చేశారు. ఐఏఎస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు రెండు తెలుగు న్యూస్ ఛానళ్లతో పాటు ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు పెట్టారు. ఈ రెండు కేసుల వ్యవహారంపై సిట్ దర్యాప్తు చేయనుంది. సిట్‌లో సభ్యులుగా నార్త్ రేంజ్ జాయింట్ సీపీ శ్వేత, చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్, హైదరాబాద్ అడ్మిన్ డీసీపీ వెంకటలక్ష్మి, సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు, విజిలెన్స్ అదనపు ఎస్పీ ప్రతాప్, సీసీఎస్ ఏసీపీ గురు రాఘవేంద్ర, సైబర్‌సెల్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రెడ్డి, సైబర్‌సెల్ ఎస్సై హరీశ్ ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో
# ఓటర్ల తుదిజాబితా ప్రకటన

ఓటర్లు కాగా.. 26,80,014 మంది మహిళా ఓటర్లు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉండటం గమనార్హం. నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉండగా.. కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా.. అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు. రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలకశాఖ కసరత్తు ముమ్మరం చేసింది. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత నోటిఫికేషన్ విడుదల కానుంది. జనాభా ప్రాతిపదికన వార్డులు, డివిజన్లు, ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. మొత్తం ఎన్నికల పర్వంలో రిజర్వేషన్ల పక్రియ అత్యంత కీలకం కావడంతో అధికారులు దీనిని సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్ల ఎన్నికలకు రంగం సిద్ధమైన సంగతి తెలిసిందే.

## 70.82 లక్షల మెట్రిక్ టన్నుల
# ధాన్యం కొనుగోళ్లు

కొనుగోలు చేసి రికార్డు నెలకొల్పిందని అన్నారు. 2025`26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ముందెన్నడూ లేని రీతిలో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని అన్నారు. గతంలో కొనుగోలు చేసిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డును ఈ ఖరీఫ్ సీజన్‌లో అధిగమించిందని చెప్పారు. ధాన్యం కొనుగోలు పక్రియలో చారిత్రక మైలురాయి అని అభివర్ణించారు. పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖలు సమన్వయం చేసుకోవడంతోపాటు రాష్ట్ర రైతుల భాగస్వామ్యంతోనే ఈ రికార్డు సాధ్యమైందని స్పష్టం చేశారు. ధాన్య సంపదకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ చేసుకుంటున్న రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వం కొనుగోలు చేసిన 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 32.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకం కాగా, 38.37 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలని మంత్రి వివరించారు. తెలంగాణలో సాధించిన దిగుబడికిగాను రాష్ట్రవ్యాప్తంగా 13.97 లక్షల మంది రైతులకు మద్దతు ధర అందించామన్నారు.

# ట్రంప్ మరో పిడుగు

### ఇరాన్‌తో వ్యాపార దేశాలపై 25 శాతం సుంకాలు
### హెచ్చరికలు జారీ చేసిన అమెరికా అధ్యక్షుడు
### ట్రంప్ బెదిరింపులకు లొంగబోమన్న ఖొమేనీ

**వాషింగ్టన్, జనవరి13:**
ఆర్థిక సంక్షోభం, అంతర్గత తిరుగుబాటు సమస్యలతో సతమతమవుతున్న ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో పిడుగు వేశారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. ఆమెరికా జోక్యం, ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ సుప్రీం లీడర్ ఆయుతొల్లా ఖమేనీ తాజాగా స్పందించారు. ఆమెరికాకు వార్నింగ్ ఇస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. శత్రువుల ముందు తలొగ్గేది లేదని గతంలో పలుసార్లు చాటి చెప్పాం. ఇప్పటికైనా అమెరికా మోసపూరిత చర్యలకు దూరంగా ఉండాలి. మా దేశానికి ద్రోహం చేస్తున్న కిరాయి మూకలపై ఆధారపడడం మానెయ్యాలి. ఇరాన్ చాలా బలమైన, శక్తివంతమైన దేశం. శత్రువు గురించి మాకు తెలుసు. వారిని ఎలా ఎదుర్కోవాలో మాకు తెలుసు. వారిని ఎదుర్కోవడానికి మేం ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటాం' అని ఖమేనీ పోస్ట్ చేశారు. ప్రజలు చేస్తున్న నిరసనలు హింసాత్మకంగా మారడంతో ఇరాన్‌పై సైనిక చర్యను చేపట్టడం గురించి అమెరికా ఆలోచిస్తోంది. ఇరాన్‌పై వైమానిక దాడులు చేయడం ఒక ఆప్షన్‌గా ఉందని ట్రంప్ యంత్రాంగం ఇటీవల ప్రకటించింది. అలాగే ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు తాజాగా ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాల్లో చైనా, తుర్కియే, యూఏఈ, భారత్ ముందు వరుసలో ఉన్నాయి.

## గాదె ఇన్నయ్య
## ఆశ్రమం, ఇంట్లో సోదాలు

అనాథశ్రమంలో మంగళవారం ఉదయం నుంచి నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఎన్ఐఏ సిబ్బందితో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనాథాశ్రమంలో మంగళవారం ఉదయం నుంచే ఎన్ఐఏ అధికారులు బృందాలుగా విడిపోయి.. ఆశ్రమంలోని రికార్డులు, కంప్యూటర్లు, ఇతర పత్రాలను నిశితంగా పరిశీలించారు. ఎన్ఐఏ సోదాలు చేస్తుండటంతో మీడియా ఆ ప్రాంతానికి చేరుకుంది. అయితే సోదాలు జరుగుతున్న సమయంలో సమాచారం బయటకు రాకుండా మీడియాను లోపలికి అనుమతించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఇన్నయ్యను ఎన్ఐఏ ఇప్పటికే అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆయనపై ఉపా చట్టం కింద కేసు నమోదు చేశారు. రిమాండ్‌లో ఉన్న ఇన్నయ్యను ఎన్ఐఏ విచారిస్తోంది. ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. విచారణలో భాగంగానే ఇన్నయ్యకు సంబంధించిన అనాథాశ్రమంలో జరిగే కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు తదితరాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. జనగామ జిల్లా జాఫర్‌గఢ్‌లో జరుగుతున్న ఈ పరిణామాలు సంచలనం రేపుతున్నాయి. ఎన్ఐఏ అధికారులు ఒక అనాథాశ్రమంపై దృష్టి సారించడం, 'ఉపా' చట్టం కింద చర్యలు తీసుకోవడం ఈ కేసు తీవ్రతను తెలియజేస్తోంది.

## వీధి కుక్కల
# బాధ్యత రాష్ట్రాలదే

చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరించింది. ప్రతి కుక్క కాటు కు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టంచేసింది. వీధి కుక్కల బెడదను నివారించేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు, కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే.. అప్పుడు ఎవరిని బాధ్యుల్ని చేయాలి? ఆ ప్రాణనష్టానికి సదరు సంస్థ బాధ్యత వహించదా అని ప్రశ్నించింది. ఇక, వీధికుక్కలకు ఆహారం పెట్టే వారి గురించి మాట్లాడుతూ.. మీకు శునకాలపై అంత ప్రేమ ఉంటే.. వాటిని మీ ఇంటికి తీసుకెళ్లి పెంచుకోండి. వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని అంటున్నారు. మీ భావోద్వేగం కేవలం కుక్కల పైన మాత్రమేనా? మేం మనుషుల గురించి కూడా సమానంగా ఆందోళన చెందుతున్నాం. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేం ఆమోదించబోం అని ధర్మాసనం వెల్లడిరచింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల దాడుల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది నవంబరులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల సమీపంలోని వాటిని షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.

## ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు





**జనగామ, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):**

సంక్రాంతి పండుగ సందర్భంగా ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దత్తత గ్రామం అయిన ఓబుల్ కేశపూర్ గ్రామంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ముగ్గుల పోటీలలో గెలిచిన వారికీ గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ గ్రామ కార్యదర్శి చేతుల మీదగా బహుమతులను ఇవ్వడం జరిగింది సంక్రాంతి పండుగ సందర్బంగా మా గ్రామంలోని మహిళలకు సంస్కృతి సప్రదాయాలకు చిహ్నంగా భావించే ముగ్గుల పోటీ కార్యక్రమము నిర్వహించి బహుమతులను ఇవ్వడం చాలా సంతోషకారం అని సర్పంచ్ జన్నంపల్లి జనార్దన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ముక్కు కరుణాకర్, గ్రామ కార్యదర్శి, ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ వెన్నెల, కోఆర్డినేటర్స్ రాజు, అంజనేయులు, నిహారిక, వాలంటీర్ సభిత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భోగి, సంక్రాతి, కనుమ శుభాకాంక్షలు జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):**

ప్రకృతితో ముడిపడి ఉన్న పండుగలన్నిటిలో తెలుగువారికి ముఖ్యమైన సంక్రాంతి పండుగ సందర్భంగా అందరికీ భోగి, సంక్రాతి, కనుమ శుభాకాంక్షలు అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారుభోగితో భోగభాగ్యాలు సంక్రాంతితో ఆనందాలు కనుమతో కొత్త సంతోషాలు ప్రతి ఇంటా నిండాలని కలెక్టర్ కోరారు
ముంగిళ్లలో అందమైన రంగవల్లులు, లోగిళ్లలో ఆనందపు వెలుగులు, జంగమ దేవరుల జేగంటలు , హరిదాసుల కీర్తనలు, భోగ భాగ్యాలు , సిరి సంపదలూ వెరసి అందరి జీవితాల్లో ఈ పండుగ తెచ్చే నూతన వైభవం వెల్లి విరియాలని ఆశిస్తూ, అందరికీ భోగి,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు

## రెండోవ సారి ఐతరాజు కవిత జ్ఞాపకార్ధంగా అన్నదానం



**నార్కట్పల్లి, జనవరి 13 (క్విక్ టుడే న్యూస్):**

ప్రతిరోజు ఉచిత భోజనం లో భాగంగా మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 476 రోజున కీ,శే,ఐతరాజు కవిత జ్ఞాపకార్ధంగా వారి భర్త ఐతరాజు రామకృష్ణ 100 మందికి నిరుపేదలకు, నిస్సయులకు,బాటసారులకు, అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కవిత కుమారులు కూతురు మొత్తం కుటుంబ సభ్యులు మరియు వార్త పేపర్ విలేకరి బండారు రాంబాబు, పాల్గొని,నిజమైన నిరుపేదల ఆకలి తీర్చటం గొప్ప సంతోషంనీ ఇచ్చింది.ఇంతటి పెద్ద కార్యక్రమం నడుపుతున్న ధైద నాగరాజు కీ ధన్యవాదములు. మా ముఖ్యమైన రోజులని ఇక్కడ జరుపటం పుణ్యంకర్యంగా భావిస్తాం అని తెలిపారు.

# సంక్రాంతి వేళ మున్సిపల్ కార్మికులతో ఆత్మీయ విందు

### పారిశుద్ధ్య సిబ్బందికి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఆవాజ్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అజారుద్దీన్



**జనగామ, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ: లోకమంతా సంక్రాంతి సంబరాల్లో మునిగి తేలుతున్న వేళ, మన నగరాన్ని శుభ్రంగా ఉంచేందుకు శ్రమిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పండుగ జరుపుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందని ఆవాజ్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. మంగళవారం జనగామలో మున్సిపల్ మిత్రుల కోసం ఆయన ప్రత్యేకంగా ఆత్మీయ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అజారుద్దీన్ మాట్లాడుతూ అందరూ పండుగ సెలవుల్లో ఆనందంగా గడుపుతున్నా, పారిశుద్ధ్య సిబ్బంది మాత్రం ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తూనే ఉంటారు. అటువంటి పారిశుద్ధ్య మిత్రులతో కలిసి ఈ సంక్రాంతి పండగ పూట భోజనం చేయడం, వారితో సరదాగా గడపడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు. సిబ్బంది అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి, వారి సేవలను అభినందించారు. భోజనం చేస్తూ వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఒక కుటుంబ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎండి అన్వర్, ఎండి జానీ, ఎండి రఫీ తదితరులు పాల్గొని పారిశుద్ధ్య కార్మికులకు తమ మద్దతును ప్రకటించారు. సమాజానికి వెన్నెముకగా నిలుస్తున్న కార్మికుల పట్ల ప్రతి ఒక్కరూ గౌరవంతో మెలిగినప్పుడే నిజమైన పండుగ అని అజారుద్దీన్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# జడ్పిటిసి బరిలో దొబ్బల వెంకటప్పయ్యకు అవకాశం

### ఎమ్మెల్యేకు కాంగ్రెస్ శ్రేణుల వినతి

**పినపాక ఆర్ సీ జనవరి13, (క్విక్ టు డే న్యూస్).**



రానున్న జడ్పిటిసి ఎన్నికలలో సీనియర్ నేత దొబ్బల వెంకటప్పయ్య కు జడ్పిటిసి బరిలో ఉండేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ అనుభవం కలిగిన మణుగూరు మాజీ సర్పంచి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటప్పయ్య జడ్పిటిసి బరిలోకి దింపాలని పార్టీ శ్రేణులు త్రిమూర్తులు, వెంకట్రావు, అబ్దుల్లా లు విజ్ఞప్తి చేశారు.గతంలో పదేళ్ళ రాజకీయ అనుభవం, అదేవిధంగా మణుగూరు మేజర్ గ్రామ పంచాయతీ లో సర్పంచి గానే గాకుండా ఓసారి రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడిగా వివిధ హొదాలలో ప్రజలకు ఎనలేని సేవలం దించిన నాయకుడని గుర్తు చేశారు. అంతేకాకుండా ఆయన పేద ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితుడై ప్రజా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత నెలలో జరిగిన సర్పంచ్ ఎన్నికలలో స్థానిక ఎమ్మెల్యే స్వగృహం అయినటువంటి మేజర్ గ్రామపంచాయతీ సమితి సింగారం పంచాయతీని ఓడించడానికి కాంగ్రెస్ పార్టీలోని కొందరు బడా నాయకులు ఎమ్మెల్యే పరువు తీయడం కోసం వేరొక పార్టీ అభ్యర్థిని గెలిపించడం కోసం పనిచేసిన కుట్రను భగ్నం చేస్తూ నేనున్నానంటూ ముందుకు వచ్చిన వెంకటప్పయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సహకారంతో మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించడం కోసం తీవ్రంగా కృషి చేసి విజయం సాధించారు. అంతేకాకుండా రైతులకు రైతుబంధు పథకం వర్తించే విధంగా కృషి చేశారని తెలిపారు. వెంకటప్పయ్య రాజకీయ అనుభవంలో రెండుసార్లు జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించినప్పటికిని, ఆనాడు కొందరు గిట్టని నాయకులు అడ్డు తగిలి ఆకాశాన్నీ కూడా తప్పించేసిన సందర్భాలు ఉన్నాయి. మంచి విద్యా, అర్హతలు కలిగిన వ్యక్తి ధొబ్బల వెంకటప్పయ్య ను రానున్న ఎన్నికల్లో జడ్పిటిసి అభ్యర్థిని చేయాలని పార్టీ శ్రేణులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఆలయ పున: నిర్మాణానికి పాలకవర్గం సహకరించాలి

**నార్కట్ పల్లి, జనవరి 13 ( క్విక్ టుడే న్యూస్ ):**

మండల కేంద్రంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ పున: నిర్మాణానికి గ్రామ పంచాయతీ పాలకవర్గ సహకరించాలని ఆలయ అర్చకుడు గుండె పూడి జానకి రామ శర్మ, సహాయ అర్చకులు ఉత్తర పల్లి నరసింహచార్యులు ఆలయ భక్త మండలి సభ్యులను కోరారు. మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపార, విద్యావేత్త యాద వెంకన్న సునీత దంపతులు కుటుంబ సభ్యులు దాతలుగా చేపట్టనున్న ఆలయ పున : నిర్మాణ పనులపై సందర్భంగా మంగళవారం ఆలయంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, ఉప సర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ రెడ్డి, అన్ని వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఆలయ పునర్విర్మానం ఎందుకు చేపట్రాసి వస్తుందో, చేపట్టాల్సిన పనులేమిటో పాలకవర్గానికి, పుర ప్రముఖులు, అర్చకులు హనుమాన్ వ్యక్తమండలి సభ్యులకు వివరించారు. ఎంతో పురాతనమైన ఈ ఆలయం గతం నుంచి భక్తులు, దాతల చేయూతతో దినదిన అభివృద్ధి చెందుతున్న విషయాన్ని వివరించారు. అదే క్రమంలో ఇప్పుడు ఆలయ పునర్మానంలో భాగంగా నూతన ధ్వజస్తంభం, సలహారం, అర్చకుని గది వంటివి నిర్మాణానికి భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఇంజనీరింగ్ అధికారి చే ప్లాన్ సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఇంకా ఏమైనా సలహాలు, సూచనలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, హనుమాన్ భక్త మండలి సభ్యులు పసునూరి శ్రీనివాస్, దయాకర్, పసునూరు రమేష్, దోసపాటి ప్రసాద్, విష్ణు, కోటయ్య, గోదాల వెంకటరెడ్డి, సామ కొండల్ రెడ్డి, బిల్లం కంటి, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## తెలంగాణ గ్రామీణ బ్యాంక్

# సేవలను సద్విని చేసుకోవాలి

### తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ కే సుబ్బారావు





**పాలేరు జనవరి 13క్విక్ టుడే న్యూస్**

పాలేరు :.తిరుమలాయపాలెంలో గ్రామీణ ప్రజలు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అందిస్తున్న విస్తృతమైన బ్యాంకింగ్ సేవలను పూర్తిస్థాయిలో వినిగించుకోవాలని తిరుమలాయపాలెం తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ కే సుబ్బారావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు స్వయం సహాయ సంఘాలు చిన్న వ్యాపారాలు యువత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ఆర్థిక పథకాలను బ్యాంకు ద్వారా సులభంగా పొందవచ్చు అన్నారు. పంట రుణాల విద్యా రుణాలు గృహ రుణాలు మహిళ సాధికారత రుణాలతో పాటు డిజిటల్ బ్యాంకింగ్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అవగాహన పెంపొందించడం ని లక్ష్యంగా బ్యాంకు పనిచేస్తుందని ఖాతాదారులను నేరుగా బ్యాంకును సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు ప్రజల ఆర్థిక అభివృద్ధి తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎప్పుడు ముందుంటుందని ఆయన భరోసానించారు. గ్రామీణ అభివృద్ధికి తోడ్పడే తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలు బ్యాంకు సేవలు బ్యాంకు సేవలతో ఆర్థిక పురోగతి సాధించండి రైతులు యువతకు వరంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు పని చేస్తుంది ప్రభుత్వ పథకాలు బ్యాంకు ద్వారానే సులభమైన చేరిపోతాయని వారన్నారు ఈ కార్యక్రమం లో బ్యాంకు మేనేజర్ కే సుబ్బారావు ఫీల్డ్ ఆఫీసర్ గోపీచంద్ గ్రామ దీపికలు మేకల కృష్ణవేణి గుపూజి ఉపేంద్ర బ్యాంకు మిత్ర అనిత జాల ఉమేష్ కళాబృందం సభ్యులు శ్రీనివాస్ రాజు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

# సంపాదకీయం

## తెలుగు లోగిళ్లలో భోగి...భాగ్యం!

భారతీయయ సంస్కృతిలో పండగలది విశేష స్థానం. ప్రత ఇపండగకూ పరమార్థం ఉంది. ఇందులో కాలనుగుణంగా పండగలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. భోగి,సంక్రాంతి, కనుమ అన్నవి దక్షిణాయం నుంచి ఉత్తరాయణ ప్రయణానికి సూచికగా గుర్తించాలి. సూర్య గమనం ముందు ఇదో విశేషం.దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవుట వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరాయణం ముందురోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు అందరు వేయటం వలన ఈ రోజుకు భోగి అనే పేరు వచ్చిందనే ప్రచారం ఉంది. శాస్త్రీయ కారణాల ప్రకారం, సూర్యుడు దక్షిణయానం కాలంలో భూమికి దూరంగా ఉండటంతో ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరుగు తుంది. ఈ చల్లని వాతావరణాన్ని తట్టుకునేందుకు, చలి బాధలను తప్పించుకునేందుకు, దక్షిణా యానంలో తాము పడిన కష్టాలు, బాధలను తట్టుకున్నందుకు.. ఉత్తరాయణ కాలంలో సుఖ సంతోషాలను కోరుకుంటూ భోగి మంటలను వేస్తారు. భుగ్ అనే సంస్కృత పదం నుంచి భోగి అనే పదం వచ్చిందని చరిత్ర ద్వారా తెలుస్తోంది. భోగం అంటే సుఖం. పురాణాల ప్రకారం, శ్రీ రంగనాథ స్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని.. దానికి సంకేతంగానే భోగి పండుగ ఆచరణలో వచ్చినట్లు పెద్దలు చెబుతారు. మరో కథనం మేరకు.. శ్రీ మహా విష్ణువు వామనుడి అవతారంలో వచ్చి బలి చక్రవర్తిని పాతాళంలోకి తొక్కింది కూడా భోగి రోజునే. ఇంకోవైపు ఇంద్రుడి పొగరును అణచివేస్తూ గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమైన రోజు కూడా భోగి రోజే అని పెద్దలు చెబుతారు. అంతేకాదు రైతుల కోసం ఈశ్వరుడు నందిని భూమికి పంపిన పవిత్రమైన రోజునే భోగి రోజు అని.. అందుకే ఈరోజు భోగి పండుగను జరుపుకుంటారు. జనవరి నెలలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి సాధారణంగా చలి మంటలను వేసుకుంటారు. కానీ భోగి మంటలనేవి కేవలం చలి తీవ్రత నుంచి తప్పించుకునేందుకు మాత్రమే కాదు.. ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా వేస్తారు. సంక్రాంతి పండక్కి సరిగ్గా నెలరోజుల ముందు ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఈ సమయంలో ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే భోగి మంటల్లో వేస్తారు. వీటిని కాల్చడం వల్ల గాలి శుద్ధి అవుతుంది. సూక్ష్మ క్రిములు నశిస్తాయి. మనకు శ్వాసకోశకు సంబంధించిన అనేక రోగాల నుంచి ఉపశమనం లభిస్తుంది. భోగి మంటల్లో పిడకలతో పాటు రావి, మామిడి, మేడి, ఔషధ చెట్ల కలప, ఆవు నెయ్యి వేస్తారు. ఆవు నెయ్యి, ఆవు పిడకలను మంటల్లో వేయడం వల్ల శక్తివంతమైన గాలి విడుదలవుతుంది. అందుకే భోగి మంటలను ప్రతి పలెటూళ్లో విధిగా వేస్తారు. అంతేకాదు ఊళ్లో ఉండే వారందరినీ కులాలకు అతీతంగా అందరినీ ఒకేచోట చేర్చి, ఐక్యమత్యం పెంచడంలో కూడా భోగి ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాదు అగ్నిదేవుడిని ఆరాధిస్తూ.. వాయుదేవునికి గౌరవం ఇచ్చినట్టు భోగి పండుగ రోజున సాయంత్రం వేళలో బొమ్మల కొలువు నిర్వహిస్తారు. ఇదే రోజున చిన్నారుల తలపై భోగి పళ్లను పోస్తారు. ఇదే రోజున బదరీ వనంలో శ్రీహరిని పిల్లాడిగా మార్చి దేవతలంతా బదరీ పళ్ల(రేగు పళ్లు)తో అభిషేకం చేశారు. అవే కాలానుగుణంగా వచ్చిన మార్పులో భోగి పళ్లుగా మారాయి. వీటితో పాటు పూలు, శనగలు కూడా కలిపి చిన్నారులపై వేయడం వల్ల వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని చాలా మంది నమ్ముతారు. సంక్రమణ మహాపర్వానికి ముందు రోజుకి ఒక ప్రాధాన్యం ఉంది. దీనికి భోగిపర్వం అని పేరు. అయితే భోగము అనే మాటకు అర్థం ఏమిటంటే అనుభవము అని. ఆనందంగా దేనిని అనుభవిస్తామో లేదా దేనిని అనుభవించడం వల్ల ఆనందం పొందుతామో దానిని భోగము అనాలి. అలాంటి భోగములు అనుభవించవలసిన రోజుని భోగి అంటారు. నిజమైన ఆనందాన్ని అనుభవించడమే నిజమైన భోగం. ఒక్కొక్కరికి ఒక్కొక్కటి ఆనందం. సామాన్యుల ఆనందాలు వేరు. వాళ్ళకి లౌకిక విషయాలు దొరికితే అది భోగం. ఆ విషయంతో విసుగు కలిగితే మరో విషయం లభించాలని. కానీ ఏది లభిస్తే మరి ఇంకేదీ కావాలని అనిపించదో, ఏది పరిపూర్ణమైన ఆనందమో అదే నిజమైన భోగం. అలాంటి భోగం యోగం వల్లనే లభ్యం అవుతుంది. అందుకే యోగులే భోగులు కాగలరు. అలాంటి దివ్య భోగం ఈరోజున అమ్మ గోదాదేవి ఆండాళ్ళమ్మ పొందినది. అదేమిటంటే పరమాత్మ ప్రాప్తి. రంగనాథుని చేపట్టినది. రంగనాథుని అనుగ్రహాన్ని పొందినది. రంగనాథుని సాంగత్యం అనబడేటటువంటి ఆ కైవల్యానందం అనే భోగాన్ని అమ్మ పొందినది కనుక ఈరోజు భోగి అనే పేరు భక్తి సాంప్రదాయం పరంగా నిర్వచించేవారు చెబుతారు. సరిగ్గా ఈ రోజుతో ధనుర్మాసం పూర్తి అవుతున్నది. తర్వాతు రీష్మ్ నుంచి మకర మాసం వస్తున్నది సౌరమానం ప్రకారంగా. ఈ ధనుర్మాస వ్రతమంతా ఈరోజు పూర్తీ జరిగి దాని ఫలితంగా అమ్మవారు స్వామియొక్క అనుగ్రహాన్ని పొందినది.భోగి లేదా భోగి పండుగ అనునది ఆంధ్రులు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఆంధ్రులు పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటిరోజును భోగి అంటారు. చలికాలంలో అత్యంత చలిగా ఉండే రోజు భోగి. ఈ రోజున ఆంధ్రులు మంటలు వేసి చలికాచుకుంటారు, ఈ మంటలనే భోగి మంటలు అంటారు. భోగిమంటలకు ఎక్కువగా తాటిఆకులను ఉపయోగిస్తారు. ఈ ఆకులను భోగికి కొన్ని రోజుల ముందే కొట్టుకొని తెచ్చి భోగిమంటల కొరకు సిద్ధం చేసుకుంటారు. అనేక ప్రాంతాలలో ప్రత్యేకంగా భోగిమంటల కొరకు తాటాకు మోపులను ఇళ్ళవద్దకే తెచ్చి విక్రయిస్తున్నారు. వీటితో పాటు మంటలలో మండగల పనికిరాని పాత వస్తువులను ముందురోజు రాత్రికి సిద్ధం చేసుకుంటారు. తెల్లవారుజామున సాధారణంగా 3 గంటల నుంచి 5 గంటల మధ్యన ఎవరి ఇంటి ముందువారు ఈ మంటలు వేయడం ప్రారంభిస్తారు. పండుగ నెలలో ముగ్గులు ప్రతిరోజు వేస్తారు, కాని భోగి రోజు ముగ్గు ఒక ప్రత్యేకత. రోజు వేసే ముగ్గుల కన్నా ఈ రోజు మరింత అందంగా రంగు రంగుల రంగవల్లికలేస్తారు. భోగి పండుగ రోజు పిల్లలపై భోగి పలు పండ్లు పోసి ఆశీర్వదిస్తారు, అందుచేత ఈ పళ్ళను భోగి పళు ్ళ అంటారు, భోగి పళ్ళ ఆశీర్వాదాన్నీ శ్రీమన్నారాయణుడి ఆశీస్సులుగా భావిస్తారు. కొన్ని ప్రాంతాలలో భోగి రోజున రైతులు తమ సాగుభూమికి ఆనవాయితీగా కొంతమేర సాగునీరు పారించి తడి చేస్తారు, ఒక పంట పూర్తయిన తదుపరి మళ్ళీ పంట కొరకు సాగుభూమిలో నీరు పారించడాన్ని పులకేయడం అంటారు, ఆనవాయితీగా భోగి రోజున పులకేయడాన్ని భోగి పులక అంటారు.

## నారావారి పల్లెలో సంక్రాంతి సంబరాలు

### ఉత్సాహంగా పాల్గొన్న చంద్రబాబు కుటుంబం
### ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన చంద్రబాబు

**చిత్తూరు, జనవరి13 (క్విక్ టుడే న్యూస్):** ఏపీ సీఎం చంద్రబాబు స్వగ్రామం నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు ఘనంగా మొదలయ్యాయి. ఈ సంబరాల్లో సీఎం చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి లోకేశ్, నారా బ్రాహ్మణి, దేవాంశ్, బాలకృష్ణ సతీమణి వసుంధర, తేజస్విని, శ్రీభరత్‌తో పాటు ఇతర కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రజలతో కలిసి సరదాగా గడిపారు. తన నివాసం ముందున్న మైదానంలో చుట్టుపక్కల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన గ్రావిరీణ క్రీడా పోటీలను సీఎం చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులు స్వయంగా వీక్షించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి, పిల్లలతో ఫొటోలు దిగి వారిలో ఉత్సాహం నింపారు. ఈ వేడుకల్లో నారా, నందమూరి కుటుంబాలకు చెందిన చిన్నారులు కూడా పాల్గొనడం విశేషం. సొంతూరులో పండుగ జరుపుకొంటూనే.. అటు కుటుంబ సభ్యులు, ఇటు సామాన్య ప్రజలతో సమయాన్ని గడుపుతూ.. సీఎం అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. రాజకీయ హడావుడికి దూరంగా, గ్రావిరీణ వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు స్థానికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. నారావారిపల్లెకు చుట్టు పక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒక్కో స్కూల్‌కు చెందిన పిల్లలతో సీఎం చంద్రబాబు దంపతులు వేర్వేరుగా గ్రూప్ ఫొటోలు దిగారు. ఈ క్రీడల్లో నారా, నందమూరి కుటుంబ చిన్నారులు పాల్గొనడం విశేషం. వీరిలో గెలుపొందిన వారికి ఇతర పిల్లలతో సమానంగా బహుమతులు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో నారా దేవాన్ష్ పలు పోటీల్లో పాల్గొని ఆకట్టుకున్నారు.పరదాల సంస్కృతికి పూర్తిగా భిన్నంగా, సొంతూరు నారావారిపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. క్రీడా పోటీల అనంతరం



ఇంటికి వెళ్లే మార్గమంతా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ముఖ్యమంత్రి స్వయంగా తమ అర్జీలు స్వీకరించడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. చుట్టు పక్కల జిల్లాల నుంచి ప్రత్యేకంగా తరలివచ్చిన ప్రజలు కూడా చంద్రబాబుకు అర్జీలు అందజేశారు. సమస్యలు విన్న సీఎం చంద్రబాబు అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది.గ్రావిరీణ క్రీడలకు ప్రోత్సాహం, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ, ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించడం వంటి చర్యలు చంద్రబాబు ప్రజాపాలనకు నిదర్శనంగా నిలిచాయి. నారావారిపల్లెలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానికంగా విశేష ఆదరణ లభించింది. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను భువనేశ్వరి, బ్రాహ్మణి పరిశీలించారు. సంబరాల్లో భాగంగా ఏర్పాటుచేసిన వివిధ క్రీడా పోటీల్లో దేవాంశ్ పాల్గొన్నాడు. ఆయా పోటీలను సీఎం, కుటుంబసభ్యులు తిలకించారు. అనంతరం విజేతలకు చంద్రబాబు, భువనేశ్వరి బహుమతులు అందజేశారు. అంతకుముందు ప్రజల నుంచి వినతిపత్రాలను సీఎం స్వీకరించారు.

## ముగ్గుల మురిపెం..
## మన సంస్కృతికి నిలువుటద్దం !

### తోర్రూరు మున్సిపాలిటీ పదకొండవ వార్డులో వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**తోర్రూరు జనవరి 13 (క్విక్ టుడే న్యూస్)**

ఆడపడుచుల అడుగుల సవ్వడి.. రంగురంగుల ముగ్గుల మెరుపులు.. ముంగిళ్లలో వెరిసిన కళాత్మకత! తోర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని పదకొండవ వార్డులో స్థానిక చెరువు కట్ట వద్ద సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటిన్నాయి.బిఆర్ఎస్ పార్టీ ?మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఉషా దయాకర్ రావు పిలుపు మేరకు మాజీ ఎంపీపీ కర్నె సోమయ్య-సద్గుణమ్మ,మాజీ కౌన్సిలర్ కర్నె నాగజ్యోతి-నాగరాజు ఆధ్వర్యంలో ఈ పోటీలను అత్యంత ఆత్మీయంగా నిర్వహించారు.?మన సంప్రదాయమే మన గుర్తింపు ?ఈ పోటీలు కేవలం బహుమతుల కోసం కాదని,మన మట్టి వాసనను,మన



తెలంగాణ సంస్కృతిని నేటి తరానికి చాటి చెప్పడమే అని నిర్వాహకులు ఎంతో గర్వంగా చాటారు.మహిళల్లో దాగి ఉన్న అద్భుతమైన సృజనాత్మకతకు ఈ వేదిక ఒక అద్దం పట్టింది.?"సంక్రాంతి అంటే కేవలం పండుగ మాత్రమే కాదు,అది మన ఆత్మీయతల కలబోత చెరువు కట్ట పక్కన మన ఆడపడుచులు వేసిన ఒక్కో ముగ్గులో మన సంప్రదాయం వెల్లివిరుస్తోంది.ఇలాంటి కార్యక్రమాలు మన మధ్య ఐక్యతను, సోదరభావాన్ని మరింత పెంచుతాయి."ప్రోత్సాహం : విజేతలకు ప్రథమ,



ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు, పాల్గొన్న ప్రతి మహిళకు ప్రత్యేక బహుమతులు అందజేసి వారి ఉత్సాహాన్ని గౌరవించారు.? కళా నైపుణ్యం: ముగ్గుల్లో గొబ్బెమ్మలు, హరిదాసులు, రైతు జీవన చిత్రాలు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి.?సామాజిక ఐక్యత కులమతాలకు అతీతంగా వార్డులోని మహిళలంతా ఒకే చోట చేరి పండుగ జరుపుకోవడం అందరిలో ఒక ఉద్వేగాన్ని నింపింది.?మన వార్డు..మన పండుగ.. మన



బిఆర్ఎస్! ఈ సంక్రాంతి ముగ్గుల పోటీలు తోర్రూరులో ఒక తీపి జ్ఞాపకంగా నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు రెడ్డబోయిన మహేష్, యూత్ అధ్యక్షులు చింతల రాజు, సందీప్, ఓరుగంటి ప్రవీణ్, రెడ్డబోయిన నరేష్, సోషల్ మీడియా ఇంచార్జి పొన్నోజు యశ్వంత్, పార్టీ నాయకురాలు ఇండ్ల సమ్మక్క, మడిపేద్ది సమ్మక్క, సైదమ్మా, కొత్తూరు పిచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు

## చట్టానికి కళ్లు లేవు.. శాంతి భద్రతలకు విలువలేదు

**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో.(క్విక్ టుడే న్యూస్):**

అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన:ఇ బోనింగ్ లో .భోగి సంక్రాంతి కనుమ పండగ సందర్భంలో భారీగా ఏర్పాట్లు చేసిన గుల్లాట కోడిపందాలు దీనికి శ్రీకారం చుడుతున్న పోలీస్ యంత్రాంగం ఇకపోతే దీని వెనకాల సబ్ డిజినల్ ఆఫీసర్ స్టేషన్ఎస్ హెచ్వో వీరిద్దరూ కలిసి పై అధికారులు ఏ విధంగా చెప్పినారో ఆ విధంగా ఈ కార్యక్రమాలకు మద్దతు తెలుపుతున్నారు. అసలు పోలీస్ అంటే ఏమిటి" శాంతి భద్రతలు కాపాడవలసిన వార లేక శాంతిభద్రతలను లెక్క లేకుండా పోయినవార. సుప్రీంకోర్టు హైకోర్టు ఆదేశించిన తీర్పును ఎందుకు తుంగలోకి తొక్కేస్తున్నారు పోలీస్ డిపార్ట్మెంట్ .ఇలాంటి చెడు వ్యసనాల దుర్వినియోగానికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకొనడం లేదని ప్రజల సాంకేతంగా తెలుపుతున్నారు.



ఈ కార్యకలాపాల వెనకాల విస్మయంగా సగభాగం హోమ్ మినిస్టర్ కూడా ముట్టడి ఉన్నట్టు తెలుపుతున్న ప్రజలు అందుకే పోలీస్ డిపార్ట్మెంట్ ఏసుకున్న యూనిఫామ్ పక్కన పడేసి .పై అధికారి ఏమి చెప్పి మరి శాసించారో అదేవిధంగా విరు కూడా ఇలానే నడుచుకుంటున్నారు. అంటే అమాయకులపై చట్ట విరుద్ధంగా నేరాలు పెట్టవచ్చు గాని . ఇలాంటి చెడు వేసినాల వారికి ప్రవర్తించే వారిపై కఠినంగా చర్యలు తీసుకోరు. ఎందుకంటే పోలీస్ డిపార్ట్మెంట్ కి భయం ఎక్కడ యూనిఫామ్ తీసి పడతాదో లేదా ట్రాన్స్ఫర్ చేస్తారో అని గుబులి పుట్టుకుంటుందా లేక చెడు వేసినాల కార్యక్రమాలు చేసే వారిచ్చిన ముడుపులికి అంకితమైపోయారా!?. అందుకే 90 లక్షలు వసూలు నిమిత్తం చేశారు. ఈ సొమ్ము ఎక్కడిది ప్రజలదా లేక అవినీతి సొమ్మ దీనికి ప్రశ్నా రూపంగా మారిపోయింది. సుప్రీం కోర్టు హైకోర్టు ఆదేశాలు తీర్పును కూడా లెక్క చేయలేదు విచారణ సైతం కూడా ఆమోదించలేదు. చెడు వ్యసనాల వారితో మాట మంత్రి వ్యవహరించిన పోలీస్ డిపార్ట్మెంట్ మేము వచ్చేసరికి మీ దగ్గర ఉన్నటువంటి కొంతమంది వ్యక్తులు నాకు అనుకూలంగా సేకరించాలి వారిపై కొన్ని కేసులు కట్టి న్యాయం బద్ధంగా న్యాయిస్థానానికి కళ్ళు కప్పాలి అంతే న్యాయిస్థానం ఎంతో కొంత ఖర్చు నిమిత్తం వేస్తారు. ఆ తర్వాత అంతా మామూలే మన స్టైల్లో ఇంట్రాగేషన్! ఇంతేగా అందుకే చట్టానికి కళ్ళు లేవంటారు పెద్దలు.ఇంత దర్జాగా పోలీస్ స్టేషన్ పరిగణంలోనే పోలీసులు చూస్తుండగానే ఇంత దారుణాని ఒడికడుతునా ఎందుకు పట్టించుకోలేదు. అని ఒక ప్రశ్నగా మిగిలిపోయింది.

## చుంచెంపూడి గ్రామంలో మనం సేవా సొసైటీ సంక్రాంతి సంబరాలు

**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో.(క్విక్ టుడే న్యూస్):**



అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం గ్రామంలో మనం సేవా సొసైటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పిల్లల కోసం వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే వృద్ధులకు, గిరిజన మహిళలకు దుస్తులు పంపిణీ చేయడంతో పాటు అందరికీ తినుబండారాలు (స్నాక్స్) అందించారు. భోగి పండుగను సంప్రదాయ పద్ధతిలో జరుపుకుంటూ, మనం సేవా సొసైటీ సభ్యులు గిరిజనులతో కలిసి ధిమ్సా నృత్యం చేసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మనం సేవా సొసైటీ ఛైర్మన్ పెడిరెడ్ల గౌతమ్ నరేంద్ర మహర్షి సంక్రాంతి ప్రాముఖ్యతపై ప్రసంగిస్తూ, గ్రామ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనం సేవా సొసైటీ ఉపాధ్యక్షుడు హరి, సభ్యులు పుష్ప, అనుదీపిక, బాను, రూపేష్, గీత, జస్వంత్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే పలువురు సామాజిక మాధ్యమ ప్రభావశీలులు (సోషల్ ఇన్‌ఫ్లుయెన్సర్లు) కూడా హాజరై సంబరాలకు మరింత వన్నె తీసుకువచ్చారు. గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని హర్షాతిరేకంగా స్వాగతిస్తూ, మనం సేవా సొసైటీ చేస్తున్న సేవలను అభినందించారు.

## క్విక్ టుడే క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్

**మేడిపల్లి, జనవరి13 (క్విక్ టుడే న్యూస్):**



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎ.శైలజ మంగళవారం క్విక్ టుడే దినపత్రిక 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై మీడియా నిర్భయంగా వెలికితీయాలని సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేయాలని జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. పాత్రికేయులు బాధ్యతాయుతంగా వ్యవహరించి నవసమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు. జర్నలిస్టులు బాధ్యతాయుతంగా మెలగాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో క్విక్ టుడే దినపత్రిక ఎడిటర్ జిల్లాల బుచ్చిరెడ్డి, నమస్తే తెలంగాణ దినపత్రిక ఎడిటర్, మేడిపల్లి ప్రింట్ మీడియా టీయూడబ్ల్యూజే (హెచ్-143) అధ్యక్షులు గొడిశాల సోమయ్యగౌడ్, సంఘం సభ్యులు నవీన్ కుమార్, గొట్టిముక్కల కిశోర్, కిశోర్, రఘు, గౌడ సంఘం సభ్యులు వేముల శ్రీనివాస్‌గౌడ్, రిపోర్టర్ ఉదయ్ తదితరులు ఉన్నారు.

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

బుధవారం 14 జనవరి 2026 quicktodaynews.com



## ప్రజలందరికీ భోగి సంక్రాంతి మరియు కనుమ పండుగ శుభాకాంక్షలు

### జనగామ అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యుడు మద్దెల కార్తీక్

**జనగామ, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):**



భోగి భోగభాగ్యాలతో
సంక్రాంతి సిరిసంపదలతో..
కనుమ కనువిందుగా జరుపుకోవాలి అని కోరుతూ,ఇంటి లోగిలి వద్ద రంగు రంగుల ముగ్గులతో వాటి మధ్యన అందమైన గొబ్బెమ్మలతో,మీ ఇంటి తలుపులు మామిడి తోరణాలతో,మీ ఇంటి గుమ్మం పసుపు కుంకుమలతో ఆనంద నిలయంగా మారి మీ ఇంటిల్లా పాదీ సంక్రాంతి సరదాలతో ఉప్పొంగే ఉత్సాహంతో ఈ పండగను అందరూ నిత్యం సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు,బంధుమిత్రులకు భోగీ,సంక్రాంతి మరియు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్న జనగామ అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యుడు మద్దెల కార్తీక్

## గృహజ్యోతి లబ్ధిదారుల పత్రాలు అందజేత




**నార్కట్ పల్లి, జనవరి 13 ( క్విక్ టుడే న్యూస్ ):**
నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం గోపాలయపల్లి గ్రామంలో 336 మంది లబ్ధిదారులకు గృహ జ్యోతి మంజూరు పత్రాలను సర్పంచ్, మాజీ ఎంపిటిసి, మచ్చ జయసుధ, ముత్యాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరిగళ మమత నరసింహ, మాజీ సర్పంచ్ గోసుల భద్రాచలం, చిన్న భద్రాచలం, దేశ గాని భవాని, వేణు, రాము పాల్గొన్నారు.

## జనగామ జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### తెలియజేస్తున్నా డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి

**జనగామ, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):**



తెలుగు ప్రజల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిక సంక్రాంతి సంక్రాంతి మీ ఇల్లు దాన్య పురశులతో కళకళలాడుతాయి ఉషోదయాన్ని హరిదాసుల కీర్తనలు జంగమ దేవరాలు హాస్యాన్ని పండించే వేషధారణలో పగటి వేషగాళ్లు బసవన్న అంటూ గంగిరెద్దు వాళ్ళు మా ఇంటికి రండి అని ఆహ్వానించే గొబ్బెమ్మలు ముగ్గింటిలో ఇంద్రధనస్సును తలపించే రంగవల్లులు భోగిమంటలు బొమ్మల కొలువులు చిరునవ్వులు చిందిస్తూ భోగి పండ్లు పోసుకునే చిన్నారులు వ్రతాలు నోములు ఆటపాటలు కోలాటాలు కోడిపందాలు గాలిపటాల రెపరెపలతో పల్లెలన్ని కళకళలాడుతాయి నేటి సంక్రాంతి అందరి జీవితాలలో నూతన కాంతిని నింపాలని ఆకాంక్షిస్తూ ముందుగా మీకు మీ కుటుంబ సభ్యులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు భోగి సంక్రాంతి మరియు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీద వస్తున్న అసత్య ప్రచారలను తీవ్రంగా ఖండిస్తున్న - పెరిక అంజయ్య



**నల్గొండ జనవరి 13 (క్విక్ టుడే న్యూస్)**
నల్లగొండ జిల్లా గౌరవ రోడ్లు భవనాలు సినీ ఆటోగ్రఫీ మంత్రి వర్యులు గౌరవ శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీద సోషల్ మీడియా మరియు కొన్ని ఛానల్ లో పత్రికలలో వస్తున్న అసత్య ప్రచారాలను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య ఖండిస్తూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేద ప్రజల దేవుడు ఎన్నో కుటుంబాలను ఎన్నో జీవితాలను కాపాడిన మహనీయుడు ఆపదలో ఉన్న అంటే నేనున్నా అనే మహా మంచి మనిషి చావు బతుకుల్లో ఉన్న ఎందరినో బతికించిన మహా నేత నల్లగొండ నియోజకవర్గ ప్రజలు చేసుకున్న పుణ్యం మనకు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మన నియోజకవర్గంలో ఉండడం ఎవరో కొందరు రాజకీయంగా ఎదుర్కోలేక ఆసత్య ప్రచారాలు చేస్తూ ఇమేజ్ ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు మీరు ఎన్ని కుట్రలు చేసినా వారి గౌరవాన్ని తగ్గించలేరు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి కార్యకర్తల బలం ప్రజల బలం ఉన్నన్ని రోజులు మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎదుర్కొనడానికి ముందు వరుస లో కార్యకర్తలం మేముంటాం ఖబర్దార్ బిడ్డ ఎవరిమీద ఆరోపణ చేస్తున్నారు ఆలోచించుకోవాలి ఈ కార్యక్రమంలో ఎస్ సి సెల్ ఉపాధ్యక్షులు పెరిక చిట్టి టౌన్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణ పరశురాం దాసరి నాగయ్య చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం

# ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

### జనగామ జిల్లా ఐద్వా అధ్యక్షురాలు ఇర్రి అహల్య

**జనగామ, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):**
జనగామ: 2026 జనవరి 25 నుండి 28 తేదీలలో హైదరాబాదులో జరుగ నున్న 14వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ను జిల్లా కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఇర్రి అహల్య మాట్లాడుతూ మహిళల సమాన హక్కుల కోసం బాల్య వివాహాలనిషేధ చట్టం ఆస్తి హక్కు చట్టం వరకట్న నిషేధ చట్టం గృహహింస నిరోధక చట్టం 498 ఏ చట్టం స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు లక్షల సంఖ్యలో ఉన్న ఇంటి పరిపాలన ఇంటి పని వాళ్ళ స్నేహ ఇంటి పని వాళ్ళ సంక్షేమ సంగం ఏర్పాటు చేసి కనీస వేతన చట్టం సాధించిందన్నారు ఒంటరి మహిళలకు పెన్షన్ ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ చేసి ముఖ్యమంత్రికి మెమోరాండం ద్వారా వారి సమస్యలని



ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఒంటరి మహిళలకు పెన్షన్ సాధించడం జరిగిందని అన్నారు ప్రభుత్వం స్పందించి ఒంటరి మహిళలకు పెన్షన్ సాంక్షన్ చేసిందన్నారు రాష్ట్రంలో చీప్ లిక్కర్ ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించి రాష్ట్రవ్యాప్తంగా జాతాలు నిర్వహించి మహిళలని ఐక్యం చేసి పోరాటం చేసింది ఫలితంగా ప్రభుత్వం చీప్లిక్కర్ను వెనక్కు తీసుకుంది అన్నారు సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు నేడు అన్ని రంగాల్లో ముందున్న నిచివేతకు గురి అవుతున్నారని స్త్రీ అంటే రెండవ తరగతి పౌరురాలుగా చూస్తున్నారన్నారు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ వల్లనే పదవులు అనుభవిస్తున్న ప్రధానమంత్రిగా రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మాట మార్చి నేడు రాజ్యాంగం మార్పు చేసి సనాతన ధర్మాన్ని జపిస్తూ మనువాదాన్ని తీసుకురావాలని చూస్తుందన్నారు మనువాదం మహిళలకు స్వేచ్ఛ ఉండకూడదని బానిసలుగా బ్రతకాలని పిల్లల్ని కనే యంత్రాలుగా ఉండాలని ప్రశ్నించకూడదని శాసిస్తుంది మనువాదాన్ని వ్యతిరేకించి మహిళల ఐక్యమై హక్కులు కాపాడుకో కోవాలన్నారు మొదటిసారిగా పోరాటాల గడ్డ తెలంగాణ రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదు మహానగరంలో జరుగు 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని జనవరి 25న జరుగు భారీ బహిరంగ సభ కు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పందిళ్ళ కళ్యాణి జిల్లా కమిటీ సభ్యురాలు ఎర్ర అనిత పల్లెర్ల లలిత సభ్యులు సిహెచ్ ప్రభావతి బిట్ల లక్ష్మి దేవేంద్ర పి ఎల్లమ్మ మచ్చ యాదలక్ష్మి చింత అనిత బూడిద విజయ వసంత జి స్వప్న గాదె లక్ష్మి మారబోయిన లక్ష్మి తదితరులు చింత అనిత తదితరులు పాల్గొన్నారు

## పల్లె దవఖానాలను ఆదరించండి

# గ్రామీణబిబి ఆరోగ్యానికి అవే వెన్నెముక

**పాలేరు జనవరి 13 క్విక్ టుడే న్యూస్**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలను తేలిక పాత్ర పోషిస్తున్నాయి. అయినప్పటికీ పూర్తిస్థాయిలో సేవలు అందుబాటులో ఉన్న ప్రజల వాటిని ఒక వాస్తవం ఈ నేపథ్యంలో పల్లె దవకాలను ఆదరించండి అనే పిలుపుతో మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. బుధవారం జూపడ గ్రామంలో జరిగిన పల్లెదవ ఖానాలోని ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో భాగంగా సుబ్లేడు ప్రభుత్వ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ బి వసుంధర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ వైద్య వ్యవస్థ పూర్తిగా సిద్ధంగా ఉంది. పల్లె దవాఖానాలు కేవలం మందులు ఇచ్చే కేంద్రాలు మాత్రమే కాకుండా ప్రజారోగ్యాన్ని కాపాడే ముందస్తురక్షణ కేంద్రాలని స్పష్టం చేశారు. పల్లె దవఖానాలే గ్రామీణ ఆరోగ్యానికి తొలి కవచం పట్టణాల వైపు పరుగులెందుకుబిబి పల్లెల్లోనే ప్రభుత్వ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాము, మమ్ములను ఆదరించండి, గ్రామాలలో మీకు మెరుగైన సేవలు అందిస్తాను. పల్లెదవ ఖానాలు బిబిప్రజారోగ్యానికి అవే ప్రాణదారం. ఆరోగ్యమైన పల్లెలె లక్ష్యంగా ప్రభుత్వం యంత్రాంగం పనిచేస్తుంది గ్రామీణ ఆరోగ్యం విప్లవానికి కేంద్ర బిందువు పల్లెదవకానాలే. సదుపాయాలు ఉన్న వినియోగం తక్కువే దీనికి కారణంనిర్లక్ష్యమేనా చిన్న జబ్బులకె పట్టణానికి పరుగులు పెట్టే ప్రజలు పల్లె దవఖానాలను ఎందుకు నమ్మటం లేదు. ప్రభుత్వపరంగా వైద్యం సేవల అందించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం చిన్నపాటి జబ్బులకే ప్రైవేటు డాక్టర్లని వెంటబెట్టుకొని మెరుగైన వైద్యం కోసమని పట్టణాలకు వెళ్లివైద్యం చేయించుకొని డబ్బులు ఖర్చు పెట్టుకోవద్దని ఈ సందర్భంగా తెలిపినారు మీరు మాకు సహకరించండి మీకు మెరుగైన వైద్యం మేం చేస్తాం గ్రామీణ ప్రజలు పల్లె వైద్యాన్ని గ్రామీణ ప్రాంతంలో పల్లె దవఖానాలపై అవగాహన పెంచే విధంగా ప్రభుత్వ పరంగా కార్యాచరణ సిద్ధం చేస్తామని ఈ సందర్భంగా తెలిపినారు. పల్లెల్లో ప్రభుత్వ వైద్య సేవలు ఎలా ఉండాలి..,.. ముందస్తు ఆరోగ్యపరీక్షలు,షుగర్, బీపీ గర్భిణీ లకు పరీక్షలు, నిరంతరం పర్యవేక్షణ,గ్రామీణ ప్రాంతాల్లో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను నిరంతరం పర్యవేక్షిస్తూ మీకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ,పోషణ,పరిశుభ్రత, వ్యాధి నివారణ పై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ మీకు సేవలు అందిస్తున్నారు. సమయపాలనతో ప్రజాలకు సేవలు చేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు గ్రామీణ వాతావరణం లో వైద్యం అందుబాటులో ఉండే విధంగా మీకు సేవలందిస్తున్నారు. ప్రభుత్వం నుండి అందే వైద్యంలో ప్రజల పాత్ర కీలకం..... ప్రభుత్వం మౌలిక వసతులు, వైద్య సిబ్బంది, ఉచిత మందులు, అందిస్తూ ప్రజల సహకారం





లేకుండా ఆరోగ్య విప్లవం సాధ్యం కాదు.చిన్న సమస్యకే పట్టణాలకు వెళ్లే ధోరణి మారాలి పల్లె దవాఖానాలె మొదటి శిక్షణ కేంద్రాలుగా భావించినప్పుడే గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ బలపడు మవుతుంది. ఆరోగ్యమైన పల్లె బిబిబలమైన రాష్ట్రం.... ఆరోగ్యమైన పల్లెబి అభివృద్ధి చెందిన రాష్ట్రానికి పునాది,ఈ కాన్సెప్ట్ ను ప్రజల ప్రజాప్రతినిధులు,వైద్య సిబ్బంది, కలిసి అమలు చేసినప్పుడే ప్రభుత్వ వైద్య సేవలు నిజమైన అర్థం చేకూరుతుందని డాక్టర్ బి వసుంధర అన్నారు ఈ కార్యక్రమంలో సుబ్లేడు పిహెచ్సి ప్రధాన వైద్యురాలు డాక్టర్ వసుంధర జూపెడ పల్లె దవఖాన వైద్య సిబ్బంది గ్రామ సర్పంచి వనవాసం నరేందర్ రెడ్డి,వార్డు మెంబర్లు గడ్డం ప్రభాకర్ రెడ్డి, అంబాలరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లి సర్పంచ్ మరియు స్థానిక

# నాయకులతో కలిసి ముగ్గుల పోటీలను ప్రారంభించిన





### ఎస్సై డి. వెంకటేశ్వర్లు

**వేములపల్లి, జనవరి 13 ( క్విక్ టుడే న్యూస్)**

దళిత జర్నలిస్టుల పోరం జిల్లా అధ్యక్షుడు పుట్టల జానయ్య ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలోని నాంచారమ్మ గుడి ఆవరణలో స్థానిక మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలను ఎస్సై డి.వెంకటేశ్వర్లు స్థానిక నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్, టిడిపి రాష్ట్ర నాయకులు జడ రాములు యాదవ్, బీఆర్ఎస్ మండల నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, మరియు స్థానిక వార్డ్ మెంబర్లు నాయకులు పాల్గొని ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు చీరలను అందించారు. తదనంతరం వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది తెలుగు ఆడపడుచులకు ఎంతో ప్రాముఖ్యమైనదని ఈ పండగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించడం ఎంతో శుభప్రదాయకమని అన్నారు. పండుగ సందర్భంగా నార్కట్పల్లి అద్దంకి హైవేపై వాహనాల రద్దీ విపరీతంగా ఉండడంతో ప్రజలు అప్రమత్తతో ఉండాలని ఎస్సై డి. వెంకటేశ్వర్లు సూచించారు .ఈ కార్యక్రమంలో పుట్టల సైదులు, ఏబీఆర్ మాజీ అధ్యక్షులు పుట్టల అనిల్, పెదమామ వినోద్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు బొంగర్ల వినోద్,వలపట్ల రమేష్,దైద శ్రీకాంత్, కిరణ్, దైద పిచ్చయ్య మరియు ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు మరియు స్థానికులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

బుధవారం 14 జనవరి 2026 quicktodaynews.com



## ఉదయ సముద్రం ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్ బడుగు చంద్రశేఖర్





**నార్కట్ పల్లి, జనవరి 13 ( క్విక్ టుడే న్యూస్):**

నల్గొండ జిల్లా నార్కట్ పల్లి, నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పెండింగ్లో ఉన్న భూ సేకరణ, రైతులకు చెల్లింపు లు తదితరుల వివరాలను వెంటనే సమర్పించాలని. అనంతరం సర్జి ఫుల్ హౌస్ ను ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తాసిల్దార్ వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ ఏఈ నవీన్, జిపిఓ అనసూర్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, బ్రాహ్మణ వెల్లంల సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**డాక్టర్ అభిలాష్ సి ఎస్**



**జనగామ, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):**

కష్టాలను కాల్చివేసే భోగి మంటలు,భోగాలను అందించే భోగి పళ్లు,కొత్త అల్లుళ్లకు స్వాగతం పలికే తోరణాలు,బరిలో పోరుకు సిద్ధమైన కోళ్లు,తెలుగు లోగిళ్ళ వద్ద రంగు రంగుల ముగ్గులు,వాటిని వేసే మెరుగుదిద్దే అందమైన రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు పిండి వంట లు,కొత్త బట్టలు ఇంకా ఎన్నెన్నో సంబరాలను జరుపుకోవాలని కోరు కుంటూభోగి భోగ భాగ్యాలను సంక్రాంతి సుఖసంతోషాలను కనుమ కమ్మని అనుభూతులను మీకు అందించాలని మీ జీవితాంతం వెల్లివిరియాలని మనసుపూర్తిగా కోరుకుంటూ ముందుగా మీకు మీ కుటుంబ సభ్యులకు భోగి సంక్రాంతి మరియు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్న డాక్టర్ అభిలాష్ సి ఎస్

## భవన నిర్మాణ కార్మికులకు ఇప్పటివరకు అందని ఇన్సూరెన్స్

**, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ పట్టణ భవన నిర్మాణ కార్మికులను విశ్వసించిన ప్రభుత్వం 2024 ,సంవత్సరాలశీ లో ప్రమాదవశాత్తు మరణించిన యాదగిరి ,కుటుంబ సభ్యులకి రావాల్సిన 6,30,000/- వేలు ఇంత వరకు లబ్ధిధరులకు అందని కారణంగా ,జనగామ , కలెక్టర్ కార్యాలయంలో సంబందిత అధికారులను కలవడం జరిగినది ఈ సందర్బంగా , కార్మిక మహేళ సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు .మస్తాన్ బి మాట్లాడుతు కార్మికులకు ,అంధవలసిన లబ్ది అంధేల పెండింగ్ లో ఉన్నా దావా లబ్ది దారులకు అంధేల సంబంధిత అధికారులు చూడాలని అన్నారు .సంవచ్చరం అయిన లబ్ధిధరులకు లబ్ధి చేకూరక పోవడం శోచనీయం అన్నారు .ఈ కార్యక్రమములో అసంగతిత కార్మిక రాష్ట్ర నాయకులు .ఎస్ కె .మీరా ,వడ్డెర సంఘం నాయకులు .శివరాత్రి నరేష్ , లబ్దిదారులు శివరాత్రి రజిత ,అజయ్ పాల్గొన్నారు.



# విద్యుత్ రాయితీ లబ్ధిదారులకు డిప్యూటీ సీఎం లేఖలు....

### ఇంటింటికీ పంపిణీ చేస్తున్న విద్యుత్ సిబ్బంది...

**పినపాక ఆర్ సీ జనవరి 13, (క్విక్ టు డే న్యూస్).**

ప్రభుత్వం ద్వారా ఉచిత విద్యుత్ సదుపాయం పొందుతున్న లబ్ధిదారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నూతన సంవత్సర, సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలియజేస్తూ పంపిన సందేశ లేఖలను విద్యుత్ శాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తున్నారు.మణుగూరు మండలం గుట్ట మల్లారం గ్రామ పంచాయతీలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వినియోగదారుడి పేరు, సర్వీస్ కనెక్షన్ నంబర్తో కూడిన వ్యక్తిగత లేఖలను ప్రతి ఇంటికీ తిరిగి అందజేస్తున్నారు.గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందుతున్న లబ్ధిదారులు, అలాగే వ్యవసాయ విద్యుత్ వినియోగదారులందరికీ ఈ లేఖలను అందజేస్తామని విద్యుత్ సంస్థలు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించాయి.ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారులు--విద్యుత్ అధికారుల మధ్య మరింత అనుసంధానం ఏర్పడి, భవిష్యత్తులో సేవలు పారదర్శకంగా, వేగంగా అందించే అవకాశం కలుగుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ అశోక్, విద్యుత్ సిబ్బంది సాగర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



TELANGANA RISING CURE - PURE - RARE

Bhatti Vikramarka Mallu
Deputy Chief Minister
Finance & Planning, Energy

ప్రియమైన జి.వెంకట మల్లు గారు,

మీకు, మీ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు.

మీకు ఉచిత విద్యుత్ సరఫరా పథకాన్ని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రవేశ పెట్టింది. మన ప్రజా ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, మరింత మెరుగ్గా, నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా అమలు చేస్తుంది.

మీతో పాటు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 30,03,813 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు ఉచిత విద్యుత్ సరఫరా అందించేందుకు, మీ తరఫున మన ప్రజా ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో 13,499 కోట్ల రూపాయలను విద్యుత్ పంపిణీ సంస్థలకు చెల్లించింది. ఇది రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న దృఢమైన నిబద్ధతకు స్పష్టమైన నిదర్శనం.


రైతన్నల అభివృద్ధే – రాష్ట్ర అభివృద్ధి అన్న అచంచల విశ్వాసంతో పనిచేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వం, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసే ప్రజాహిత కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగించేందుకు కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మీకు భరోసా ఇస్తున్నాను.

ఈ సంక్రాంతి పండుగను మీరు మీ కుటుంబ సభ్యులు మరింత ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ...

మీ
(భట్టి విక్రమార్క మల్లు)

13884464 / 404122-180

Off: R. No.9, 10 & 11, 2nd Floor, Dr. BR Ambedkar Telangana Secretariat, Hyderabad – 500022
Phone: 040-23453220, Email: dychiefministertelangana@gmail.com



# నల్లగొండ ప్రభుత్వాసుపత్రిలో కలెక్టర్ చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ





**నల్గొండ జనవరి 13 (క్విక్ టుడే న్యూస్)**

ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజ లకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. చం ద్రశేఖర్ అన్నారు. ఆస్పత్రి లోపల, బయట ఎల్లప్పుడూ పరిశు భ్రంగా ఉంచాలని, డాక్టర్లు, సిబ్బంది సమ యపాలన పాటించాలని చెప్పారు.మంగ ళవారం అయన నల్లగొండ ప్ర భుత్వ ప్రధాన ఆస్పత్రిని ఆకస్మికం గా తనిఖీ చేశారు.మాత, శిశు సంరక్షణ కేంద్రంలో ఓ పి, స్కానింగ్, వైద్యులు ,సిబ్బంది హాజరు రిజిస్టర్లు తనిఖీ చేశారు. వి విధ చికిత్సల నిమిత్తం ఆస్పత్రికి వ చ్చిన రోగులతో ఆయన ప్రత్యక్షంగా మాట్లాడారు. స్కానింగ్ సెంటర్ ను తనిఖీ చేసి రోజుకు ఎంత మందికి స్కానింగ్ చేస్తారని ఇన్ పేషెంట్లు ఔట్ పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పక్కనే ఉన్న దివ్యాం గుల ధ్రువపత్రాల జారీ కేంద్రాన్ని, రోగుల సహాయకులు వేచి ఉండే గదిని తనిఖీ చేశారు. వెయిటింగ్ హాల్ ఎప్పటికప్పుడు శు భ్రం చేయా లని, టాయిలెట్స్ ప్రతిరోజు శు భ్రప రచాలని, వెయిటింగ్ హాలు కు బోర్డు ఏర్పాటు చేయాలని శానిటేషన్ ఇంచార్జిని ఆదేశించారు.ధ్రువపత్రానికై యూడిఐడి కేంద్రానికి వచ్చిన నార్కెట్ పల్లికి చెందిన సైద మ్మ ,తుమ్మడం గ్రామానికి చెందిన నాగరాజులతో ఆయన మాట్లాడి ఎప్పుడు వచ్చారని ఏ రోజు స్లాట్ ఇచ్చారని యుడిఐడిలో ధ్రువప త్రాల జారీ ప్రక్రియను అడిగి తెలు సుకున్నారు. 823 మందికి స్కానింగ్ నిర్వహించినప్పటికీ, పరీక్షలు నిర్వహించడం, ధ్రువపత్రాలు జారీ చే యడం ఉందని యుడిఐడి ఇంచార్జి తెలుపగా, కేసులు పెండింగ్ లో లే కుండా చూడాలని, పని వేగవంతం చేయాలని, పెండెన్సీ తగ్గించాలని ఆదేశించారు.దివ్యాంగుల ధ్రువపత్రాల జారిపై డి ఆర్డిఓ శేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు వి వరించారు. మరుగుదొడ్లను తనిఖీ చేసి ఎప్పుడు వాటిని పేషెంట్లకు అందుబాటులో ఉంచాలని,రోజు రెండుసార్లు టాయిలెట్లు శు భ్రం చే యాలని నిర్వాహకులను ఆదేశించారు.అనంతరం క్రిటికల్ కేర్ విభా గాన్ని కలెక్టర్ సందర్శించి స్కిన్, ఓ పి ,ఫిజియోథెరపీ విభాగాలను తని ఖీ చేశారు.అలాగే ఫిజియోథెరపీ కోసమై వచ్చిన హుజూర్నగర్ సమీపంలోని కా ల్వపల్లి కి చెందిన నాగయ్యతో మా ట్లాడరు. బిపి ఎక్కువగా ఉందని, పక్షవాతం లక్షణాలు ఉన్నందువల్ల ఆసుపత్రికి వచ్చానని చెప్పగా ఎప్ప టికప్పుడు బీపీ తెలుసుకోవాలని, పక్షవాతం వంటివి రాకుండా ముం దు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, తాగుడు వంటివి మానేయాలని, మంచి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఆసుపత్రి క్యాంటీన్ ను తనిఖీ చేసి అక్కడ ఉ ద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్ట ర్ ను, అవుట్సోర్సింగ్ సిబ్బంది హా జరును పరిశీలించారు. క్యాంటీన్ ద్వారా రోగులకు,డాక్టర్లకు అందిస్తు న్న భోజనం పై వాకబు చేశారు. కొం తమంది అవుట్సోర్సింగ్ ఉద్యోగు లు సమయానికి రాకపోవడాన్ని గ మనించిన జిల్లా కలెక్టర్ డాక్టర్లు, సిబ్బంది అందరూ సమయం ప్రకారం విధులకు హాజరు కావాలని, ఆల స్యంగా వచ్చిన వారందరికీ మేమో లు జారీ చేయాలని ఆస్పత్రి సూప రింటెండెంట్ నేత నరసింహారా వు ను ఆదేశించారు.కాగా క్యాంటీన్ మరమ్మతులకు ని ధులు మంజూరు చేయాలని సూ ప రింటీండెంట్ జిల్లా కలెక్టర్ కు విన్న వించారు. జిల్లా కలెక్టర్ వెంట జిజి హెచ్ సూపరింటీండెంట్ నేత నర సింహా రావు డిఆర్డిఓ శేఖర్రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేష్, డాక్టర్ స్వరూప,డాక్టర్ వందన తది తరులు ఉన్నారు.

# వచ్చే విద్యాసంవత్సరం నాటికి తరగతి గదుల నిర్మాణ పూర్తి చేయాలి-కలెక్టర్ చంద్రశేఖర్

**నల్గొండ జనవరి 13 (క్విక్ టుడే న్యూస్)**

విద్యా సంవత్సరం నాటికి నల్లగొండ ఎస్ ఎల్ బిసీ వద్ద చేపట్టిన యంగ్ ఇండి యా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పా ఠశాల అకడమిక్ బ్లాక్, తరగతి గ దుల నిర్మాణ పనులను పూర్తి చేసి అప్పగించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అధికారు లను ఆదేశించారు. మంగళవారం ఆయన ఎస్ఎల్ బి సి వద్ద ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసి డెన్షియల్ పాఠశాల నిర్మాణ పను లను తనిఖీ చేశారు.పనులు నిరంతరం కొనసాగించాల ని, ఒక్క రోజు కూడా పనులు ఆగ రాదని, నిర్దేశించిన సమయానికి ముందే నిర్మాణం పూర్తి చేసి అప్ప గించాలని, ముఖ్యంగా వచ్చే విద్యా సంవత్సరం నాటికి అకాడమిక్ బ్లా క్ ,తరగతి గదులను పూర్తి చేసి ఇ వ్వాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బా ల ప్రసాద్ ను ఆదేశించారు.ఇందుకుగాను టైం షెడ్యూల్ ఏర్పా టు చేసుకొని నిర్దేశించిన సమయం ప్రకారం పనులు పూర్తి చేయాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియ ల్ పాఠశాల నిర్మాణ పనుల పురోగ తిని సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల నిర్మాణ పను లు నాణ్యతగా ఉండాలని, భవనా నికి బీటలు రావడం ,నాణ్యత లో పించడం వంటివి ఉండకూడదని, ఒకవేళ అలాంటివి జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల లకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న దని, నిర్మాణాలు పూర్తయినట్లుగా నిధులు సైతం విడుదల చేస్తున్నద ని, అందువల్ల ఈ విషయంపై ప్రత్యే క దృష్టి కేంద్రీకరించి నిర్మాణ పను లు వేగవంతం చేయాలన్నారు. నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రే టె డ్ రెసిడెన్షియల్ పాఠశాలకు సంబం ధించి కాంపౌండ్ వాల్ తో పాటు పా ఠశాలకు సంబంధించిన స్థలం మొ త్తం భద్రతగా ఉండేలా చూసుకోవా లని ఈ ని ఆదేశించారు.మునుగోడు పాఠశాల నిర్మాణ పను లను సైతం ఇదేవిధంగా వేగవంతంగాపూర్తిచేయాలన్నారు. తక్కినని యోజకవర్గాలలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియ ల్ పాఠశాల పనులకు సంబంధిం చి న స్థలాలను వెంటనే పొజిషన్లోకి తీ సుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ బాల ప్రసాద్ నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియ ల్ పాఠశాల వివరాలను జిల్లా కలెక్ట ర్ కుమ్యాప్ ద్వారా పాఠశాల బ్లాక్ లు, డార్మెటరీ, తరగతి గదులు, ప్రి న్సిపల్, సిబ్బంది క్వార్టర్స్ తదితర అన్ని వివరాలను తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠ శాల నిర్మాణ పనులను పరిశీలించా రు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదన పు క లెక్టర్, ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి, న ల్గొండ తహసిల్దార్ పరశురాం, ఇంజ నీరింగ్ అధికారులు ఉన్నారు.



RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
బుధవారం 10 డిసెంబర్ 2025
quicktodaynews.com


# సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే మార్గం

## - నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్



**అనంతపురం, జనవరి 13, (క్విక్ టుడే న్యూస్) :**

దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాల బాటే సరైనదని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూక్యా జయరాం నాయక్, కాశి రవీంద్రబాబులు పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్ బాబు చేతులేదుగా మంగళవారం నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ప్రాతినిధ్యాలతో సరిపోవటం లేదని, ఐక్య ఉద్యమ కార్యాచరణే సరైన మార్గం అని వారు తెలియచేశారు. పీఆర్సీ,పెండింగ్ డీఎలు, డీఏ బకాయిలు, సీసీఎస్ రద్దు, ఈహెచ్ఎస్ అమలు వంటి సమస్యలు ఎప్పటి నుంచో అపరిష్కృతంగానే ఉన్నాయని చెప్పారు. గతంలోలా ప్రభుత్వాలు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మానవతా దృష్టితో స్పందించే పరిస్థితులు లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఉపాధ్యాయులు తమ హక్కులను సాధించుకునేందుకు ఉద్యమ బాట పట్టడానికి సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఏ జిల్లా నాయకులు రాజు నాయక్, బాలసుబ్రమణ్యం, శరత్ , తదితరులు పాల్గొన్నారు.ద

# ఏరియా ఆసుపత్రిలో ముగ్గుల పోటీలు

## విజేతలకు బహుమతులు

## అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.






**పినపాక ఆర్ సీ జనవరి13, (క్విక్ టు డే న్యూస్).**

సంక్రాంతి పండుగ పర్వదిన సందర్భంగా మణుగూరు వంద పడకల ఆసుపత్రిలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గెలిచిన మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో ఆసుపత్రి సూపర్డెంట్ సునీల్, గౌరీ ప్రసాద్,డాక్టర్ కృష్ణ శ్రీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బహుజన వర్గాలకు చెందిన సేవకులకు,


# చెరువుగట్టు దేవస్థానం శాశ్వత డైరెక్టర్లుగా ప్రకటించాలి



**నార్కట్ పల్లి, జనవరి 13 ( క్విక్ టుడే న్యూస్)**

రెండవ శ్రీశైలం గా ప్రసిద్ధిగాంచిన చెరువు గట్టు పుణ్యక్షేత్రం, వేల సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్నది, అలాంటి పుణ్యక్షేత్రానికి తరతరా లుగా సేవ చేస్తూ వస్తున్నటువంటి, బహుజన వర్గాలకు చెందిన, చాకలి, మంగలి, కుమ్మరి, మాదిగ, వడ్డెర సామాజిక వర్గాలకు శాశ్వత డైరెక్టర్లుగా ప్రకటించాలని , ఎల్లారెడ్డిగూడెం బీఎస్పీ నాయకులు , స్థానిక శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం గారికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు, స్థానిక వార్డు మెంబర్ మేడి వాసుదేవ్, సీనియర్ నాయకులు మేడి అశోక్ ,గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపంగి దిలీప్, మండల కోశాధికారి పాలే మహేష్, దండు ప్రసాద్, నారపాక రాజు, సిరిపంగి భూపాల్, దండు ప్రశాంత్, నాగిళ్ల ,సురేష్ మహేందర్ ,హరికృష్ణ, సతీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్విక్ టుడే నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**తొర్రూర్ జనవరి 13(క్విక్ టుడే న్యూస్)**

పట్టణం కేంద్రం లోని పదకొండవ వార్డు లోని సంక్రాంతి ముగ్గుల్లో పోటీల్లో భాగంగా మాజీ ఎంపీపీ కర్నె సోమయ్య-సద్గుణమ్మ, మాజీ కౌన్సిలర్ కర్నె నాగజ్యోతి-నాగరాజు ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సరానికి సంబంధించిన క్విక్ టుడే న్యూస్ క్యాలెండర్‌ను శుభసూచక వాతావరణంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూౌ ప్రజలకు దైనందిన జీవితంలో ఉపయోగపడే విలువైన సమాచారం,జాతీయ పండుగలు, ముఖ్యమైన తేదీలు,ప్రత్యేక సందర్భాలను ఒకే చోట పొందుపరిచిన క్యాలెండర్‌ను విడుదల చేయడం ఆనందకరమని తెలిపారు. ఇలాంటి ప్రయత్నాలు ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, సమాచారంతో పాటు అవగాహనను పెంచే విధంగా ఉంటాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమం అనంతరం క్విక్ టుడే న్యూస్ క్యాలెండర్ ప్రతులను స్థానిక ప్రజలకు పంపిణీ చేయగా,వారు సంతోషంతో స్వీకరించారు. ఈ కార్యక్రమం పట్ల స్థానికుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. క్విక్ టుడే న్యూస్ సేవాభావంతో చేస్తున్న ఈ ప్రయత్నం మరిన్ని విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

# చంద్రబాబు, లోకేష్‌లను కలసిన ఏపీఐఐసీ డైరెక్టర్





**అనంతపురం, జనవరి 13, (క్విక్ టుడే న్యూస్) :**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్య ఐటీ శాఖా మంత్రి లోకేష్ లను ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. సంక్రాంతి సందర్భంగా స్వగ్రామమైన నారావారిపల్లెకు విచ్చేసిన చంద్రబాబు, లోకేష్ కు చల్లా లక్ష్మీ ప్రసాద్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాతరలు మన సంస్కృతికి ప్రతీకలు

## - మంత్రి సత్యకుమార్ యాదవ్



**శ్రీ సత్యసాయి జిల్లా (ముదిగుబ్బ), జనవరి 13, (క్విక్ టుడే న్యూస్) :**

భారతదేశంలో గ్రామీణ ప్రజలు జరుపుకునే జాతరలు మన సంస్కృతికి ప్రతీకలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలంలోని అడవి బ్రాహ్మణపల్లి తండాలో మంగళవారం జరిగిన మారెమ్మ తల్లి జాతర మహోత్సవంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారెమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి అమ్మవారికి విశేష పూజలు అర్పించారు. అనంతరం సంప్రదాయ పల్లకి సేవా కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజలతో కలసి జాతర ఉత్సవంలో భాగమయ్యారు. సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు సంప్రదాయాలను, ఆచారాలను పరిరక్షిస్తూ తరతరాలుగా కొనసాగిస్తున్న ఈ విధమైన జాతరలు మన సంస్కృతికి ప్రతీకలని మంత్రి పేర్కొన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ జాతర గ్రామ ఐక్యతకు, సామాజిక సౌహార్దానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇటువంటి సంప్రదాయ వేడుకలు యువతకు మన మూలాలను గుర్తు చేస్తాయని తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, గ్రామాల సంప్రదాయ సంస్కృతిని కాపాడటానికి కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు మంత్రివర్యులను ఘనంగా ఆహ్వానించి, సంప్రదాయ రీతిలో సత్కరించారు.

## ఉడిపి హొటల్ పై చర్యలకు

# నోటీసులు జారీ, సాంబార్‌లో జెర్రీ ప్రత్యక్షంతో




**నల్గొండ జనవరి 13 (క్విక్ టుడే న్యూస్)**

జిల్లా కేంద్రంలో హైదరాబాద్ రోడ్డు లో సుదీర్ఘకాలంగా పేరుగాంచిన శ్రీ ప్రసాద్ ఉడిపి హొటల్ లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. రోజువా రీగా అల్పాహార సమయంలో ఓ వినియోగదారునికి సరఫరా చేసిన సాంబార్‌లో జెర్రీ ప్రత్యక్షం కావడం సంచలనం సృష్టించింది. ఈ క్రమం లో ఇదేంటయ్యా అంటూ సాంబార్ లో జెర్రీ వచ్చిందశీటూ సదర్ విని యోగదారుడు ప్రశ్నించడంతో ఈ లోపు విషయం సామాజిక మధ్య ల్లో చక్కర్లు కొట్టడంతో అధి కాస్త వివాదంగా మారింది. వినియోగదారులు ప్రశ్నల మీద ప్ర శ్నలు సంధించడంతో ఒక్కసారిగా కంగుతిన్న హొటల్ సిబ్బంది మా యజమానికి చూపిస్తామశీటూ సాంబార్‌ను లోపలికి తీసుకెళ్లి కొద్దిసేపటి తర్వాత బయటకు వచ్చి విష యం బయటకు రాకుండా సాం బా ర్‌ను పారేసినట్లు ఆరోపణలు వెల్లు వెత్తాయి. ఈ సందర్భంగా హొటల్ లో ఇలాంటి దురదృష్టకర సంఘట న చోటు చేసుకోవడంపై జరగడంపై అల్పాహార ప్రియుల నుండి ఆగ్ర హం పెల్లుబికితోంది. హొటల్ పై అధికారుల దాడు లు ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ లు అవసరమంటూ కస్టమర్ల నుంచి ఒత్తిడి రావడంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు వెలువెంటనే హొటల్ లో తని ఖీలు చేపట్టారు. నల్గొండ పట్టణం హైదరాబాద్ రోడ్డులోని శ్రీ ప్రసాద్ ఉడిపి హొటల్లో సాంబార్‌లో (జెర్రీ) ఉన్నట్లు వచ్చిన ఫిర్యాదు ఆధారం గా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ శ్రీమతి వి. జ్యోతిర్మయి ఆదేశాల మేరకు మంగళవారం సదరు ఫిర్యాదుపై త క్షణ తనిఖీలు, చర్యల నిమిత్తం ఫు డ్ సేఫ్టీ అధికారులను ఆదేశించ డం తో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ హొట ల్‌ను తనిఖీ చేయడం ద్వారా పలు లోపాలను గుర్తించారు. ప్రధానంగా ఫుడ్ లైసెన్స్ ప్రదర్శించ కపోవడం, ఆహారం నిర్వహించే సిబ్బంది ప్రాథమిక పరిశుభ్రత నిబం ధనలు పాటించకపోవడం, ఆహార పదార్థాలను నేలపై నేరుగా నిల్వ చేయడం, రవ్వ మరియు పిండి వం టి ఆహార పదార్థాలలో అనవసర పదార్థాలు ఉండటం మరియు పు రుగులు పట్టి ఉండటం, స్టోర్‌రూమ్ బయటకు నేరుగా తెరిచి ఉండటం, రక్షణ జాలం లేకపోవడం వల్ల ఎలుకలు, పురుగులు, దుమ్ము మరియు తేమ లోనికి ప్రవేశించే అవకాశం ఉండటం, కూరగాయలను పరిశుభ్ర త లేని పరిస్థితుల్లో బయట నిల్వ చేయడం వల్ల ఈగలు, పురుగులు మరియు దుమ్ముకు గురికావడం వంటి అనేక లోపాలను గుర్తించారు. అదేవిధంగా వంటగది మరియు స్టోర్‌రూమ్‌లలో పొగ మచ్చలు, దు మ్ము మరియు నూనె మరకలు ఉం డటం, అనుమతించిన పరిమితులను మించి వంట నూనెను పునర్వినియోగం చేయడం, మార్గదర్శకాలకు అనుగుణంగా ఎ లాంటి రికార్డులు నిర్వహించకపో వడం తో పాటు కీటక నియంత్రణ, ఫుడ్ హ్యాండ్లర్స్ శిక్షణ, డీప్ క్లీనింగ్ మరియు స్టోర్ రిజిస్టర్లకు సంబం ధించిన రికార్డులు లేకపోవడశీ పై అధికారులు అభ్యంతరాలు వెలిబుచ్చారు. ఈ నేపథ్యంలో ఉడిపి హొటల్ కు నోటీసులు జారీ చేశారు. పురుగులు పట్టిన 6 కిలోల ఉప్మా ర వ్వ మరియు 3 లీటర్ల వాడిన వం ట నూనెను ధ్వంసం చేశారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ ప్రకారం రెండు నమూనాలు పరీక్షల కోసం సేకరించారు. సురక్షిత ఆహార ని ర్వ హణ మరియు నిల్వ విధానాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.

హొటల్ సిబ్బందికి ఆహార పదార్థా ల సరైన నిల్వ విధానాలు, పరిశుభ్ర త పాటించాల్సిన నిబంధనలు మరియు ఆహార కలుషితాన్ని నివారిం చే చర్యలపై అవగాహన కల్పించ డం జరిగింది. నాణ్యత లోపాలు ఉ న్న, వినియోగానికి అనర్హమైన ఆ హార పదార్థాలను అక్కడికక్కడే గు ర్తించి నిబంధనల ప్రకారం ధ్వంసం చేశారు. సేకరించిన ఆహార నమూనాల ప్ర యోగశాల నివేదికలు ఆధారంగా ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం ప్రకారం తదుపరి చట్టపర మై న చర్యలు చేపట్టబడతాయని ఉ మ్మడి నల్లగొండ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి వెల్లడించారు. ఈ రకమైన ఉల్లంఘ నలకు పాల్పడి నిర్లక్ష్యంగా వ్యవ హ రించి ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ సదరు వ్యాపారులను హె చ్చరించారు.



## మీనాక్షి చౌదరి
# పండగ సందడి

### అనగనగా ఒకరాజుతో మళ్లీ నేడు రాక

టాలీవుడ్‌లో 'లక్కీ హీరోయిన్'గా పేరు తెచ్చుకున్న అందాల భామ మీనాక్షి చౌదరి ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ జోష్‌లో కొనసాగుతోంది. గత ఏడాది సంక్రాంతికి విడుదలైన 'వస్తున్నాం' సినిమాతో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఆమె, ఇప్పుడు మరోసారి పండగ సీజన్‌ను టార్గెట్ చేస్తోంది. యంగ్ హీరో నవీన్ పోలిశెట్టితో కలిసి నటించిన తాజా చిత్రం 'అనగనగా ఒక రాజు' తో ఈసారి కూడా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు మంచి స్పందన తెచ్చుకోగా, ప్రమోషన్స్‌లో మీనాక్షి చౌదరి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ముఖ్యంగా ప్రీ రిలీజ్ ఈవెంట్స్, ఇంటర్వ్యూల్లో ఆమె మాట్లాడిన సరదా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇటీవల ఓ ప్రమోషనల్ ఈవెంట్‌లో తనకు కాబోయే భర్త గురించి మాట్లాడిన మీనాక్షి చౌదరి, కొన్ని ఆసక్తికరమైన 'కండిషన్స్' పెట్టి అందరినీ నవ్వులు పూయించింది. తన భర్త డాక్టర్, నటుడు లేదా మిస్టర్ ఇండియా మాత్రం అసలు కాకూడదని స్పష్టం చేసింది. తాను ఇప్పటికే సినిమా రంగంలో ఉన్నానని, ఇంట్లో మరోసారి అదే ప్రొఫెషన్ అవసరం లేదని చమత్కారంగా వ్యాఖ్యానించింది. అంతేకాదు, తన జీవిత భాగస్వామికి 100 ఎకరాల పొలం ఉండాలి అంటూ చెప్పిన మాటలు ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వ్యవసాయం, పల్లెటూరి వాతావరణం అంటే తనకు చాలా ఇష్టమని తెలిపింది. ఇక ఇంటి పనుల విషయంలో కూడా మీనాక్షి తన స్టైల్‌లో కండిషన్స్ పెట్టింది. వంట చేయడం, బట్టలు ఉతకడం, ఐరన్ చేయడం వంటి పనులు రావాలని చెప్పి నవ్వులు పూయించింది. అబ్బాయికి గతంలో బ్రేకప్స్ ఉన్నా తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే పొడవుగా ఉండాలని మాత్రం కచ్చితంగా చెప్పింది. రోజుకు రెండు మూడు సార్లు లవ్ ప్రపోజ్ చేస్తూ, గిఫ్ట్స్ ఇచ్చే వ్యక్తే తన 'రాజు' అంటూ సరదాగా పేర్కొంది. ఇటీవల కొంతకాలంగా మీనాక్షి చౌదరికి టాలీవుడ్ హీరోలతో ప్రేమాయణం ఉందంటూ పలు రూమర్స్ వినిపించాయి. అయితే వాటన్నింటినీ ఆమె ఖండిస్తూ, పూర్తిగా అబద్ధమని కొట్టిపారేసింది. ప్రస్తుతం తన పూర్తి ఫోకస్ సినిమాలపైనే ఉందని స్పష్టం చేసింది. 'అనగనగా ఒక రాజు' సినిమాతో పాటు మీనాక్షి చౌదరి ఇతర భాషల్లోనూ బిజీగా ఉంది. కోలీవుడ్ స్టార్ హీరో విక్రమ్ నటిస్తున్న 63వ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే తమిళంలో 'వృషకర్మ' అనే చిత్రంలోనూ కీలక పాత్ర పోషిస్తోంది.





### ఆనాటి ఘటన గుర్తు చేసుకున్న పార్వతి తిరువోతు

తమిళ నటి ఆ పార్వతి తిరువోతు ఓ సినిమా షూటింగ్ లో తనకు జరిగిన చేదు సంఘటన గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తమిళ్ లో ధనుష్ హీరోగా 2013లో మరియన్ అనే సినిమా వచ్చింది. భరత్ బాలా దర్శకత్వం వహించిన ఈ సినిమా అప్పట్లో సూపర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమా షూటింగ్ గురించి మాట్లాడుతూ ' నేను తమిళంలో 'మరియన్' అనే సినిమాలో నటించాను. షూటింగ్ మొదటి రోజు షూటింగ్ లో హీరో ధనుష్ తో లవ్ సీన్ చేస్తున్నాను ఆ సీన్ లో నన్ను పూర్తిగా నీళ్లలో ముంచేశారు. వాళ్ళు నాపై నీళ్లు పోస్తున్నారు. సీన్ సరిగా రాలేదని మళ్ళీ మళ్ళీ నీళ్లు పోస్తూనే ఉన్నారు. అప్పుడు చాలా ఇబ్బంది పడ్డాను. కానీ నా చుట్టూ ఎవరూ నన్ను జాగ్రత్తగా చూసుకోలేదు. ఒకానొక సమయంలో నేను వాళ్ళ దగ్గరికి తిరిగి వెళ్లి హోటల్ కి వెళ్లి బట్టలు మార్చుకుని వస్తాను కాస్త బ్రేక్ ఇవ్వండి అని చెప్పను. వాళ్ళు కాదు అది సాధ్యం కాదు అని అన్నారు. నాకు ఇంకా ఓపిక నశించి గట్టిగా అరుస్తూ ' నేను పీరియడ్స్ లో ఉన్నాను. నేను వెళ్లాలి అని అరిచాను. వాళ్ళు ఏమనుకుంటారోనని కూడా నేను అసలు ఆలోచించలేదు. అప్పుడు సెట్ లో 50 మంది ఉన్నారు. వాళ్ళలో ముగ్గురు మాత్రమే అమ్మాయిలు. అవేవి పట్టించుకోకుండా నేను వెళ్ళిపోయానన్నారు. బట్టలు మార్చుకుందామన్న అదనంగా డ్రెస్ తెచ్చుకోక పోవడంతో ఇబ్బంది పడ్డానని వివరించారు.

# వివాదంలో యశ్ టాక్సిక్

### మహిళా కమిషన్ నోటీసులు

కన్నడ స్టార్ నటుడు యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'టాక్సిక్' చిత్రం ప్రస్తుతం వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమా టీజర్‌ను ఇటీవల చిత్రబృందం విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా టీజర్‌లో అశ్లీలతతో పాటు అభ్యంతరకర సన్నివేశాలు ఎక్కువగా ఉన్నాయంటూ ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఆప్ రాష్ట్ర కార్యదర్శి ఉషా మోహన్ ఈ ఫిర్యాదులో పేర్కొంటూ.. టీజర్‌లోని దృశ్యాలు పిల్లల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపేలా ఉన్నాయని, తక్షణమే ఈ టీజర్‌ను సామాజిక మాధ్యమాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన మహిళా కమిషన్ వెంటనే రంగంలోకి దిగింది. టీజర్‌లోని అభ్యంతరకర దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సెన్సార్ బోర్డుకు లేఖ రాసింది. అంతేకాకుండా, దీనిపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని ఆదేశించింది. 'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' అనే ఉపశీర్షికతో రూపొందుతున్న ఈ చిత్ర గ్లింప్స్‌లో ఇంటిమేట్ సన్నివేశాలు ఎక్కువగా ఉండటంతో నెట్టింట పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ విమర్శలపై దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ కాస్త ఘాటుగానే స్పందించారు. ఒక మహిళా దర్శకురాలు అయ్యుండి ఇలాంటి సన్నివేశాలను ఎలా చిత్రీకరించారు అంటూ వస్తున్న కామెంట్లను చూసి తాను ఏమాత్రం ఆశ్చర్యపోవడం లేదని, ఆ విమర్శలను తాను చాలా తేలిగ్గా తీసుకుంటున్నానని ఆమె స్పష్టం చేశారు.





# జపాన్‌లో పుష్ప-2 విడుదల

### జపాన్ చేరుకున్న హీరో అల్లు అర్జున్

ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన 'పుష్పరాజ్' ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాడు. జనవరి 16న జపాన్‌లో 'పుష్ప 2: ది రూల్' భారీ స్థాయిలో విడుదల కానున్న నేపథ్యంలో, ఈ చిత్ర ప్రమోషన్ల కోసం బన్నీ స్వయంగా రంగంలోకి దిగారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన కుటుంబంతో కలిసి జపాన్ రాజధాని టోక్యోకు చేరుకున్నారు. సోమవారం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో భార్య స్నేహా రెడ్డి, పిల్లలు అయాన్, అర్హలతో కలిసి కనిపించిన బన్నీ టోక్యో చేరుకున్నట్లు తెలుస్తుంది. టోక్యోలోని తన హోటల్ గది నుంచి నగర అందాలను చూపిస్తూ అల్లు అర్జున్ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటో ప్రస్తుతం వైరల్ అవుతోంది.సినిమా విషయానికి వస్తే.. జపాన్ పంపిణీ సంస్థలు 'గీక్ పిక్చర్స్', 'షోచికూ' సంయుక్తంగా ఈ చిత్రాన్ని అక్కడ విడుదల చేస్తున్నాయి. జపాన్ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా ఈ సినిమాను అక్కడ 'పుష్ప కున్రిన్' అనే టైటిల్‌తో విడుదల చేస్తున్నారు. సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో రష్మిక మందన్న 'జాతర' ఎపిసోడ్ మరియు ఫహాద్ ఫాసిల్ పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్ జపాన్ ఆడియన్స్‌ను కూడా మెప్పిస్తాయని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ అందించిన పాటలు ఇప్పటికే గ్లోబల్ వైడ్ వైరల్ అయ్యాయి. భారత్‌లో ఐదు భాషల్లో విడుదలైన 'పుష్ప 2', ఇప్పటికే సంచలన వసూళ్లతో 'ఇండస్ట్రీ హిట్'గా నిలిచింది. ఇప్పుడు జపాన్ మార్కెట్‌ను కూడా కొల్లగొట్టడం ద్వారా ఇండియన్ సినిమా ఖ్యాతిని మరింత పెంచాలని మైత్రీ మూవీ మేకర్స్ ఎªలాన్ చేస్తున్నారు.

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com